Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 8 విశాఖపట్నం, 6 అక్టోబరు 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేఖరులు కావలెను
విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 7013785256

## రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళమాత వంటశాలను ప్రారంభించిన సీఎం



**తిరుమల:** శ్రీవారి ప్రసాదం నాణ్యత విషయంలో రాజీపడబోమని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆం దోళన చేస్తే నాటి పాలకులు పట్టిం చుకోలేదన్నారు. ప్రస్తుతం పూర్తి ప్రక్షాళన చేపట్టామని...భక్తుల అభిప్రా యాన్ని తీసుకుంటామన్నారు. తిరుమ లలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను శనివారం సీఎం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... "వకుళా మాత కేంద్రీయ వంటశాలను ప్రారం భించడం ఆనందంగా ఉంది. 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చు. వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశాం. శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. ముడిసరుకుల నుండి ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు...దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ప్రత్యేకత ఉంది.' అని అన్నారు.

**భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు**

'టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం... రాబోయే రోజుల్లో

(మిగతా 2లో)

## 'డ్రగ్స్ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ..' కాంగ్రెస్‌పై మోదీ ఆరోపణలు

ముంబయి: ప్రధాని నరేంద్రమోదీ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని విమర్శించారు. ఇటీవల దిల్లీలో రూ.వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత కేసులో ఓ కాంగ్రెస్ నేత ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమం లో శనివారం మహారాష్ట్రలోని వాసింలో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ డ్రగ్స్ కేసు గురించి ప్రస్తావించారు. యువతను కాంగ్రెస్ పార్టీ మాదక ద్రవ్యాల వైపు నెట్టి.. ఆ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని భావిస్తోందని ఆరోపించారు.

కాంగ్రెస్‌ను అర్బన్ నక్సల్స్ ముఠా పాలిస్తోందని..ఆ పార్టీ ప్రమాదకరమైన అజెండాను ఓడించేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.



భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులతో కాంగ్రెస్ ఎంత సన్నిహితంగా ఉంటుందో ప్రజలు గమనించాలని అన్నారు. బ్రిటిష్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్ కూడా దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులను తమతో సమానంగా పరిగణించదని దుయ్యబట్టారు. భారతదేశాన్ని ఎప్పటికీ ఒకే కుటుంబం పాలించాలని వారు భావిస్తారని ఆరోపించారు.

మహారాష్ట్ర

(మిగతా 2లో)

## అమరావతికి త్వరలో కొత్త రైల్వే లైన్: జీఎం అరుణ్ కుమార్

దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఏపీకి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో రైల్వే లైన్ ఏర్పాటునకు సర్వే పూర్తి అయిందని జీఎం పేర్కొన్నారు. ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు లైన్ సర్వే పూర్తయిందని, రైల్వే బోర్డు ఆమోదం, నిధులు మంజూరు కాగానే కొత్త రైల్వే లైన్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్ పరిధిలోని పార్లమెంట్ సభ్యులతో విజయవాడ సత్యనారాయణపురం వద్ద ఉన్న ఎలక్ట్రికల్ ట్రాక్షన్



ట్రైనింగ్ సెంటర్‌లో సమావేశం నిర్వహించారు.

రాష్ట్రంలో 73 రైల్వే స్టేషన్లను ఆధునికీ కరిస్తున్నామని ఈ సందర్భంగా జీఎం తెలిపారు. తిరుపతి, నెల్లూరు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ.21వేల కోట్ల రైల్వే లైన్ల ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ఎంపీలు చేసిన ప్రతిపాదనలను రైల్వే బోర్డుకు నివేదిస్తామని ఆయన తెలిపారు. పలు అభివృద్ధి అంశాలపై తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. బడ్జెట్‌లో

(మిగతా 2లో)

## విద్యార్థులకు కన్సర్న్ సంస్థ స్కూల్ బ్యాగులు వితరణ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం సాయంత్రం పెందుర్తి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ లో కన్సర్న్ సంస్థ పెందుర్తి జోన్ లో ఉన్న వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ పరిధిలో ఉన్న పేద విద్యార్థులు 100 మందికి స్కూల్ బ్యాగులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమము ప్రారంభిస్తూ కన్సర్న్ మేనేజింగ్ ట్రస్టీ డా.పి.కె. జోస్ మాట్లాడుతూ సంస్థ ద్వారా నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశ్యంతో కాంపైన్ చేస్తున్నాము. అందులో భాగంగా బ్యాగ్ లు, ల్యాప్టాప్ లు, పాటశాల భవనాల రిపేర్లు వంటి కార్యక్రమాలు చేస్తున్నాము. పొందడం ద్వారా జీవించవచ్చు , ఇవ్వడం ద్వారా జీవితాన్ని ఇవ్వవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమం ముఖ్య అతిథి పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ .చంద్ర శేఖర్ గారు మాట్లాడుతూ ఇష్టంగా చదువుకోవాలి. ఒక అంశం నేర్చుకోవడం లో పట్టుదల వుండాలి.

వి.సి.సి. వ్యవస్థాపకులు డాక్టర్ కె. రమాప్రభ మాట్లాడుతూ చదువుతో పాటు ఎదో ఒక అంశంలో నైపుణ్యాన్ని కూడా పెంపొందించుకోవాలి.

(మిగతా 2లో)

## 32 వార్డులో జివిఎంసి కమిషనర్ పర్యటన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ 4వ జోన్ 32 వార్డు పరిధిలో అల్లిపురం, నేరెళ్ల కోనేరు, చలువతోట, తారకరామ కాలనీ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజ్ తో కలిసి శనివారం పర్యటించారు.

ఈ సందర్భంగా ఆ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజ్ వార్డులో పలు సమస్య లను కమిషనర్ దృష్టికి తీసుకురాగా, కమి షనర్ స్పందిస్తూ వార్డులోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నేరెళ్ల కోనేరు ప్రాంతంలో కొంతవరకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఉందని మిగిలిన ప్రాంతానికి భూగర్భ డ్రైనేజీని పొడిగించడానికి చర్యలు తీసుకుంటామని, ఆ ప్రాంతంలో కాలువలు రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రధాన రోడ్లలో చెట్లు కొమ్మలు పెరిగినందున వాటికి ట్రిమ్మింగ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పురాతనమైన ఏడుగుళ్ళు ప్రాంతంలో

(మిగతా 2లో)

## రాజేంద్రప్రసాద్ ఇంట తీవ్ర విషాదం



**హైదరాబాద్:** ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన కుమార్తె గాయత్రి (38) కన్నుమూశారు. ఛాతీలో నొప్పి రావడంతో ఆమెను హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గాయత్రి తుదిశ్వాస విడిచారు.

రాజేంద్రప్రసాద్‌ను సినీ ప్రముఖులు పరామర్శించి ధైర్యం చెబుతున్నారు. గతంలో జరిగిన ఓ ఆడియో రిలీజ్ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ తన కుమార్తె గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తల్లి లేని ప్రతి ఒక్కరూ కుమార్తెలో తన తల్లిని చూసుకుంటారన్నారు. 'బేవర్స్' మూవీలో కూతురు సెంటిమెంట్‌తో వచ్చిన 'తల్లి తల్లి నా చిట్టి తల్లి..' అనే పాట తనకెంతో ఇష్టమన్నారు. ఆ పాటను గాయత్రికి ఎన్నోసార్లు వినిపించినట్లు చెప్పారు. రాజేంద్రప్రసాద్ కుమార్తె పార్థివ దేహానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. సినీ నటులు చిరంజీవి, వెంకటేశ్, అల్లు అర్జున్ సాయికుమార్, దర్శకుడు త్రివిక్రమ్ తదితరులు రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించారు.

(మిగతా 2లో)

## కంటి సేవల్లో అద్భుతమైన ప్రగతి సాధించిన శంకర్ ఫౌండేషన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్య మైన కంటి వైద్య సేవల్లో పేరుగాంచిన శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్, నాయుడు తోట విశాఖపట్నం ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు మాసముల్లో (ఏప్రిల్ - సెప్టెంబర్ 2024) తన కార్యకలాపాల యొక్క అన్ని రంగాలలో అసా ధారణ పనితీరును ప్రదర్శించింది. సమాజంలోని అణగారిన వర్గాలకు నాణ్యమైన కంటి సంరక్షణ సేవలను అందించడానికి ఫౌండేషన్ యొక్క నిబద్ధత అచంచలమైనది, మరియు ఈ అంకితభావం అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. అపరేషనల్ హైలైట్స్: అవుట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) పనితీరులో గణనీయమైన పెరుగుదల కనిపించింది, సేవలందిస్తున్న రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఏప్రిల్-సెప్టెంబర్ వరకు మొత్తం 15,714 శస్త్రచికిత్సలు, వివిధ పథకాల కింద 13,194 కంటిశుక్లం శస్త్రచికిత్సలు జరిగాయి. ఈ ఆరు నెలలలో లక్షకు పైగా రోగులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఇంత అద్భుత పని తీరును సాధించిన ఫలితాలను కే బంగార్ రాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్ & లైజన్), ఒక ప్రకటనలో తెలియచేసారు.

సామాజిక ఔట్ రీచ్ మొత్తం 276 ఉచిత కంటి వైద్య శిబిరాలు కుగ్రామాలలో నిర్వహించి 17,612 కంటి పరిక్షలు చేశారు. ఆవిధముగా శంకర్ ఫౌండేషన్ పేద, నిరుపేద రోగులకు ఉచితంగా సేవలు అందిస్తూ సమాజంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది. సామాజిక బాధ్యత పట్ల ఈ నిబద్ధత ఫౌండేషన్ యొక్క అవుట్ రీచ్ కార్యక్రమాలు మరియు కమ్యూనిటీలో స్పష్టంగా కనిపిస్తుంది.

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ప్రారంభం 1997 నుండి 2024 సెప్టెంబర్ 30వరకు బేస్ హాస్పిటల్ చేసిన మొత్తం కంటి శస్త్రచికిత్సలు 4,58,297 , కంటి రోగ నిర్ధారణ పరీక్షలు 26,66,463 మందికి నిర్వహించారు.

అలాగే శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ శ్రీకాకుళం శాఖలో 11,567 మంది కి కంటి పరిక్షలు చేసారు, 2,917 మంది కి కంటి శస్త్రచికిత్సలు నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ మద్దిలపాలెం శాఖలో ఓపీ స్క్రీనింగ్ 8067, శస్త్రచికిత్సలు 699, గాజువాక శాఖలో ఓపీ స్క్రీన్ చేయబడింది 6601, శస్త్ర చికిత్సలు 161 నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ మధురవాడ శాఖలో కంటి పరిక్షలు 3,747 మంది రోగులకు చేసారు , శస్త్రచికిత్సలు 68 మంది కి నిర్వహించారు.

ఆసుపత్రి అన్నివిభాగాలలో నాణ్యమైన కంటి సేవలను అందించడము ద్వారా ప్రజలకు మరింత చేరువైనదని కే రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. ఉద్యోగులు, డాక్టర్ల నైపుణ్య , నిబద్ధత ను ప్రశంసిస్తూ అయన దసరా శుభ కాంక్షలను తెలియచేసారు.

ఆహ్వానం

డా. పి. అప్పా రావు, MBBS, MD,
రిటైర్డ్ ప్రొఫెసర్ మరియు మైక్రోబయాలజీ విభాగం అధిపతి,
ఆంధ్రా మెడికల్ కాలేజీ, విశాఖపట్నం

వారిచే స్థాపించబడిన **జనరల్ మెడికల్ ప్రాక్టీస్ క్లినిక్**
ప్రారంభోత్సవానికి మేము ఆహ్వానిస్తున్నాము.

తేదీ: **06-10-2024 ఆదివారం,** సమయం: **ఉదయం 11:20**

స్థానం: మా ఫామ్‌హౌస్, దిబ్బపాలెం గ్రామం, చీడికాడ మండలం,
అనకాపల్లి జిల్లా- 531026.
మార్గం: మంగళాపురం గ్రామం, వయా కోనం రిజర్వాయర్ రోడ్డు.

**ప్రముఖులు**

ముఖ్య అతిథి
శ్రీమతి. తుమ్మపాల నిరంజని,
దిబ్బపాలెం సర్పంచ్.

గౌరవ అతిథులు
శ్రీ. డాక్టర్ పి. సరోజ్, MD, అనస్థీషియాలజీ ప్రొఫెసర్ MIMS VZM
శ్రీమతి. కంటె పద్మ రేఖ, మంగళాపురం సర్పంచ్.
శ్రీ. దారపు పెద్దినాయుడు, ఎంపీటీసీ, దిబ్బపాలెం.
శ్రీమతి. పత్తి అప్పలనరసమ్మ , ఎంపీటీసీ, మంగళాపురం.
శ్రీ పత్తి రామా రావు, శ్రీ కంటె వెంకటప్పారావు, శ్రీ నందరపు రమణ బాబు
మరియు అనేక ఇతర ప్రముఖ అతిథులు.

మీ సమక్షంలో మరియు ఆశీస్సుల కోసం ఎదురుచూస్తున్నాము.
ఈ ఈవెంట్‌ను విజయవంతం చేయడంలో మీ మద్దతు
మరియు భాగస్వామ్యాన్ని మేము అభినందిస్తున్నాము.

మరిన్ని వివరాలు లేదా సందేహాల కోసం సంప్రదించండి
**డి.చాణుక్య మేనేజర్ 9848136548**

చిరునామా కోసం
స్కాన్ చేయండి

# సమ్మిళిత ఆర్థిక విధానాలకు పెద్దపీట వేస్తూ స్వర్ణాంధ్ర -2047 విజన్ ప్లాన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించనున్న స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ ప్లాన్ పై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి చర్చ జరిగింది. జిల్లాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, రైతు సంఘాల సభ్యులు పలు అంశాలపై ఆచరణాత్మకమైన సలహాలు, సూచనలు అందజేశారు. 2047 నాటికి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సమ్మిళిత ఆర్థిక విధానాలకు పెద్దపీట వేయాలని, కొత్త ఆవిష్కరణలను స్వాగతించాలని, సాంకేతికతను మరింత పెంపొందించుకోవాలని అభిప్రాయపడ్డారు. రాబోయే ఐదేళ్లలో (2029 నాటికి) విశాఖపట్టణం రూపురేఖలు మారిపోయేలా వినూత్న ప్రాజెక్టులు చేపట్టాలని, విద్య, యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించాలని, వ్యవసాయ రంగంలో ఆధునిక విధానాలను అవలంభించి ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి చర్చ జరిగింది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ ఉండాలని, ఆధునిక విధానాలు అనుసరించాలని సభ్యులంతా సలహాలు, సూచనలు చేశారు.

సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముందుగా రాష్ట్ర, జిల్లా ప్లాన్ లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాల కాలం పూర్తికాబోతున్న నేపథ్యంలో వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ప్రణాళికలను రూపొందించాల్సి ఉందని, ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలకు సమప్రాధాన్యం కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలకు చోటు కల్పించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయని, సుమారు 975 కిలోమీటర్ల తీరప్రాంతం ఉందని గుర్తు చేశారు. వాటి సమతౌల్యత దెబ్బతినకుండా భవిష్యత్తు కార్యాచరణలు రూపొందించుకున్నట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించగలమని పేర్కొన్నారు. గ్రోత్ ఇంజిన్స్ ను గుర్తించి ప్రోత్సహకాలను అందించాల్సి ఉందని అన్నారు. ఆర్థిక, సామాజిక, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ.. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముందుకెళ్లాల్సి ఉందని పేర్కొన్నారు. ఉద్యోగ, వ్యాపార అవకాశాలను పెంపొందించేలా శిక్షణలు అందించాలని, వాతావరణ పరిస్థితులను బేరీజు వేసుకుంటూ పంటల ప్రణాళికను రూపొందించాలని సూచించారు. పీపీపీ విధానంలో ప్రాజెక్టులు చేపట్టినట్లయితే భవిష్యత్తు లక్ష్యాలను త్వరితగతిన చేరుకోగలమని పేర్కొన్నారు. పేదరిక నిర్మూళన, శక్తి వనరుల పునరుత్పాదకత, లింగ సమానత్వం, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగాలని అప్పుడే ఆశించిన ఫలితాలు సిద్ధిస్తాయని కలెక్టర్ అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ. హబ్స్, టెక్నాలజీ సర్వీస్ హబ్ లను అందుబాటులోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వ్యవసాయ రంగంలో నూతన విధానాలను అవలంభించాలని, అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలను వినియోగించాలని, మార్కెటింగ్ సదుపాయాలను విస్తృతం చేయాలని అభిప్రాయపడ్డారు. పూర్తి సేంద్రీయ ఆహార పంటలను ప్రోత్సహించటం ద్వారా మానవుల ఆరోగ్యం కాపాడుకోగలమని,, జీవన ప్రమాణాలను పెంచేందుకు అవకాశం కలుగుతుందని సూచించారు.

**2029 నాటికి విశాఖ రూపురేఖలు మారిపోవాలి**

ఐదేళ్ల ప్రణాళికలో భాగంగా 2029 నాటికి విశాఖపట్టణం రూపురేఖలు మారిపోయేలా కొత్త ఆవిష్కరణలు చేయాల్సి ఉందని, స్థానిక పరిస్థితులను బేరీజు వేసుకొని ముందుకు సాగాల్సి ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తన ప్రజెంటేషన్ లో భాగంగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర జీఎస్డీపీలో జిల్లా వాటా 9.15 శాతం ఉందని అది 15 శాతానికి పెరిగేలా అందరూ సమష్టి కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలను తీర్చుతూ.. మౌలిక వసతులను కల్పిస్తూ ప్రజారోగ్యం, సంక్షేమం దృష్ట్యా మరిన్ని ఉత్తమ చర్యలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. తాత్కాలిక సమస్యలను అధిగమిస్తూ... దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించే దిశగా సమ్మిళిత విధానాలతో కూడిన ప్రణాళికలు రూపొందించాల్సి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని భూమి వినియోగాన్ని పెంచాలని, విద్యా, వైద్య రంగంలో నాణ్యత పెరగాలని, యువతలో నైపుణ్యం పెంచాలని, కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని పేర్కొంటూ కలెక్టర్ తన ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం వివిధ రంగాల నిపుణులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రైతు సంఘాల సభ్యుల నుంచి జిల్లా కలెక్టర్ సలహాలు, సూచనలు స్వీకరించి నమోదు చేసుకున్నారు.

సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, సీపీవో శ్రీనివాసరావు, క్రెడాయ్, ఫిక్కీ, ఆర్.ఐ.ఎన్.ఎల్., వి-సెజ్, బెల్ తదితర సంస్థల ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

ఆదివారం 06 -10-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం,శరదృతువు
ఆశ్వయుజ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. చవితి తె. 06.01 |
| నక్షత్రం | : విశాఖ రా. 09.58 |
| వర్జ్యం | : రా. 02.14 ల 03.56 |

## డైట్ కళాశాలలో అంగరంగ వైభవంగా జరిగిన దసరా నవరాత్రి ఉత్సవాలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాలలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి తొమ్మిది విగ్రహ మూర్తులను తయారు చేసి పూజించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులు శాస్త్రీయ నృత్యంతో అలరించారు. విద్యార్థులు నవ దుర్గల అవతారాలలో మహిషాసుర వధించు వృతాంతం ని చాలా అద్భుతంగా నృత్యం ద్వారా చూపించారు. ఉత్తరాదిన ప్రాచుర్యం పొందిన గార్బా నాట్యాన్ని కూడా విద్యార్థులు ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. డైట్ చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఇటువంటి కార్యక్రమాల ద్వారా మనయొక్క సంస్కృతీ సంప్రదాయాలను పెంపొందించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తామని తెలియజేసారు. ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రంలో పాల్గొన్న విద్యార్థులకు ఆకర్షణీయ బహుమతులను ప్రధానం చేసారుఈ కార్యక్రమంలో డి.ఎల్.సి.సి కోఆర్డినేటర్ షబీనా, డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఈశ్వర రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, వివిధ ఇంజనీరింగ్ విభాగ అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అలవరుచుకోవాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అలవరుచుకోవాలి అని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ముకుంద రావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం మాదవధార లోని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో "స్వచ్ఛతా హి సేవ 2024" పై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తమ వలె తమ ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీస్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కర్బన ఉద్గారాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి అని కోరారు. విద్యార్థులు పర్యావరణ హితంగా జీవించాలని, కాలుష్యం నివారణకు అవసరమైన అవగాహన కల్పించేందుకు కృషి చెయ్యాలి అన్నారు. ప్రతీ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి నిరంతరం చెయ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫిస్ మేనేజర్ బి శ్రీనివాస్ రావు, రీజనల్ ఆఫీస్ ఎఇ శ్రీ లక్ష్మి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, కోఆర్డినేటర్లు జె రవితేజ, ఐ కృష్ణ కుమారి, జె రాజేశ్వరి, వ్యూస్ సంస్థ కో ఆర్డినేటర్ జె రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నాటిక ప్రదర్శనలను ప్రారంభించిన జబర్దస్త్ ఫేమ్ సత్తిపండు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని ప్రసిద్ధి చెందిన గవరపాలెం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక శ్రీ గౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం కళ్యాణమండపం లో ఈనెల 3 నుండి 7 వరకు నిర్వహిస్తున్న కర్రి రమేష్ జ్ఞాపకార్థం ఉభయ తెలుగు రాష్ట్రాల నాటకోత్సవాలలో భాగంగా శనివారం నాటిక ప్రదర్శనలను జబర్దస్త్ కళాకారుడు పిఎన్వి సత్యనారాయణ

( సత్తిపండు) ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న నాటక ప్రదర్శనలు భవిష్యత్తులో కూడా జరగాలని నాటకం సజీవంగా ఉండాలని, కొన్ని సంస్థలకు ఈ నాటకోత్సవాలు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాటక ఉత్సవాల విరాళధాత కర్రి సన్యాసినాయుడు, కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, నాటకోత్సవాల పర్యవేక్షకుడు కేయం నాయుడు, శ్రీ కనకదుర్గమ్మ ఉత్సవ్ కమిటీ చైర్మన్ భీమరసెట్టి వరహా సూకరాజు, వర్తక సంఘం కోశాధికారి పెంటకోట శ్రీనివాస్, శ్రీ గౌరీ పరమేశ్వరి ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, గౌరీ సేవా సంఘం కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, పెంట కోట సూరప్పారావు మల్ల సూరిబాబు, దేవాదుల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

**ప్రేక్షకులను అలరించిన నాటికలు.**

కార్యక్రమం అనంతరం మొదటి ప్రదర్శన అరవింద ఆర్ట్స్ తాడేపల్లి గుంటూరు వారిచే ప్రదర్శించబడిన మనస్విని నాటిక రచన వల్లూరి శివప్రసాద్ దర్శకత్వం గంగోత్రి సాయి, రెండవ ప్రదర్శన ఆరాధన ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారి నాటిక క్షేత్రం రచన ఆకురాతి శిల్ప, జీవి మనోహర్ దర్శకత్వం వహించారు. రెండు నాటికలు ప్రేక్షకుల ప్రశంసలు పొందాయి. నటీనటులు తమ పాత్రలకు ప్రాణం పోశారు.

## విశాఖపట్టణం ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన పి. శ్రీలేఖ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్టణం ఆర్డీవోగా పి. శ్రీలేఖ శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఈమె జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం నుంచి జిల్లాకు వచ్చారు. ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళమాత వంటశాలను ప్రారంభించిన సీఎం

భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. గ్రీనరీ ప్రస్తుతం 72 శాతం ఉంది...దీన్ని 90 శాతానికి తీసుకెళ్లే అవకాశం ఉంది. బయో డైవర్సిటీకి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. భక్తులకు దివ్య క్షేత్రంగా తిరుమల ఎప్పుడూ ఉంటుంది. భక్తల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. లడ్డు ప్రసాదంతో పాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి. నేను నిద్ర లేచిన సమయంలోనైనా, నాకు కష్టం వచ్చిన ప్రతిసారి వెంకటేశ్వరున్ని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రంగా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు...ఆ ఎకో సిస్టం కాపాడతాం. ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది...ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు,మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత స్ట్రీమ్ లైన్ చేస్తాం. క్యూ మేనేజ్ మెంట్ కూడా సరిగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్ మెంట్ లో కూడా మార్పు వచ్చింది. దీంతో భక్తులు హర్షిస్తున్నారు." అని సీఎం అన్నారు.

### 'డ్రగ్స్ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ..' కాంగ్రెస్‌పై మోదీ ఆరోపణలు

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ స్థానికంగా ఉన్న జగదాంబ మాత ఆలయంలో పూజలు చేశారు. అనంతరం సంత్ సేవా లాల్ మహారాజ్ సమాధి వద్దకు వెళ్లి సంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్ మ్యూజియాన్ని ప్రారంభించారు. అంతే కాకుండా ముంబయిలో మొట్టమొదటి భూగర్భ మెట్రో లైన్‌ను ప్రారంభించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 18వ విడత నిధులు విడుదల చేశారు. దీని ద్వారా సుమారు 9.4 కోట్ల మంది రైతులకు సుమారు రూ.20,000 కోట్ల సహాయం అందింది.

### అమరావతికి త్వరలో కొత్త రైల్వే లైన్: జీఎం అరుణ్ కుమార్

ఏపీలో రైల్వే ప్రాజెక్టులకు రూ.9,151 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఏపీలో రూ.21వేల కోట్ల పనులు జరుగుతున్నాయని, అందులో 1,687 కిలోమీటర్ల కొత్త, డబుల్, ట్రిపుల్ లైన్ పనులు ఉన్నాయని చెప్పారు. ఏపీలో 97 శాతం రైల్వే లైన్లు విద్యుదీకరణ జరిగాయని వివరించారు. గత మూడేళ్లలో తొమ్మిది ఆర్వోబీలు, 79 ఆర్‌యూబీలు నిర్మించామని, వివిధ స్టేషన్లలో 35 పుట్ ఓవర్ బ్రిడ్జ్ లు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మరో 12 బ్రిడ్జీలు ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయనున్నామని తెలిపారు.

### విద్యార్థులకు కన్సర్న్ సంస్థ స్కూల్ బ్యాగులు వితరణ

అలా జరిగినప్పుడే వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడగలరు అని తెలియజేశారు.

వి.సి.సి. జిల్లా కన్వీనర్ పెందుర్తి జోన్ లో పిల్లల కు నివాస ప్రాంతాలలో క్లబ్స్ ఏర్పాటు చేసి పిల్లలకు అనేక అంశాల పై శిక్షణ ఇవ్వాలి అన్నారు. వి సి సి పిల్లలకి సహకారాన్ని అందించిన కన్సర్న్ సంస్థ డాక్టర్ జోస్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు కలిసి నిర్వహించాలని అందుకు సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాలేజీ వివిధ విభాగాల అధిపతులు విఆర్ఎల్ మూర్తి, డా. ఎం.నాగమణి బి.శేష సాయి పాల్గొన్నారు. ఐద్వా నాయకులు రమణి, అప్పల నాయుడు, విసిసి కు ఆర్డి నేటర్ పి.సతీష్ వాలంటీర్స్ లక్ష్మి, తనూజ , ఈశ్వర రావు, రూప చంద్ర శేఖర్ మొ,, వారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో చైతన్యనగర్, బంటా కాలనీ, వీరా నగర్, అప్పలనర్సయ్య కాలనీ, నాయుడుతోట, సుజాత నగర్ నుంచి

ఎంపిక చేసిన ఎల్కేజీ నుంచి డిగ్రీ వరకు ఉన్న విద్యార్థులకు బ్యాగులు ఇవ్వడం జరిగింది.

### 32 వార్డులో జివిఎంసి కమిషనర్ పర్యటన

తరతరాలుగా 60 కుటుంబాల ప్రజలు జీవిస్తున్నారని, ఇది మురికివాడ ప్రాంతమైనందున ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని, అలాగే అదే ప్రాంతంలో వారి నివాసం కొరకు ప్రభుత్వం తరపున శాశ్వత గృహ సముదాయం నిర్మించాలని కార్పొరేటర్ విన్నపం మేరకు ఆ స్థలాన్ని పరిశీలించి పూర్తి వివరాలతో నివేదిక అందించాలని పట్టణ ప్రణాళిక అధికారులను కమీషనర్ ఆదేశించారు. చలువతోట ప్రాంతంలో నిర్మాణంలోనున్న కళ్యాణమండపం గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే ఉందని దీనిపై మొదటి అంతస్తును నిర్మించాలని కార్పొరేటర్ కోరగా పరిశీలిస్తామని కమిషనర్ తెలిపారు. నేరెళ్ల కోనేరు, తారకరామా కాలనీ పరిసర ప్రాంతాలలో ప్రజలు సామాజిక కార్యక్రమాలు, శుభకార్యాలు చేసుకునేందుకు కళ్యాణ మండపం గాని, కమ్యూనిటీ హాలు గాని లేనందున సమీపంలోనున్న 34వ వార్డు పరిధిలో గల నరహరిదొడ్డి ప్రాంతంలో నిరుపయోగంగా ఉన్న ఒరియా స్కూలు, బాల్యం కేంద్రాల వద్ద ఉన్న స్థలాన్ని కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు వాటి కొలతలను, వివరాలను నివేదించాలని పట్టణ ప్రణాళిక అధికారులకు కమీషనర్ ఆదేశించారు. అనంతరం ఆ వార్డులో ప్రజలకు అవసరమగు మౌలిక సదుపాయాలు పరిశీలించి వివరాలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు కమీషనర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పట్టణ ప్రణాళిక అధికారి ధనుంజయ రెడ్డి, ఏ.సి.పి. ఝాన్సీ లక్ష్మి, ఉప కార్య నిర్వాక ఇంజనీరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రప్రసాద్ ఇంట తీవ్ర విషాదం

రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి (38) మరణం దిగ్భ్రాంతి కలిగించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి చిన్న వయసులోనే అకాల మరణానికి గురికావడం అత్యంత దురదృష్టకరం. ఈ విషాద సమయంలో ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను. గాయత్రి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు సంతాపం తెలియజేశారు.

"ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి హఠాన్మరణం దిగ్భ్రాంతి కలిగించింది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. పుత్రిక వియోగాన్ని తట్టుకొనే మనోధైర్యాన్ని ఆయనకు ఇవ్వాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నాను"- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

"నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి మృతి బాధాకరం. ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను"- ఏపీ మంత్రి లోకేశ్

"నాకు అత్యంత ఆప్తులైన రాజేంద్ర ప్రసాద్ గారి కుమార్తె గాయత్రి మరణం చాలా విషాదకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" -ఎన్టీఆర్.

## శ్రీ గౌరీ సేవ సంఘంలో సామూహిక సహస్రనామ పూజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు భాగంగా శనివారం అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ, కోట శ్రీకర్ శర్మ ఆధ్వర్యంల అమ్మవారు భక్తులకు గజలక్ష్మిగా అమ్మవారిని గా భక్తులకు దర్శనమిచ్చారు. మండపంలో



మహిళలు కు సామూహిక సహస్రనామ పూజ నిర్వహించారు. భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# విశాఖ సమాచారమ్

ఆదివారం 06-10-2024


## యుద్ధ ఫలితాల్లో?

ఈ యుద్ధాలు ప్రపంచానికి ఒక గొప్ప ప్రశాంతతను కల్పించనున్నాయి. ముఖ్యంగా ప్రతి దేశానికి...ఆ దేశపు శత్రువులు ఎవరో...మిత్రులు ఎవరో తేల్చేయనున్నాయి.

ఏ దేశపు పోరాటం అయినా బాహ్య శత్రువులతో లేదు...ఎక్కువ నాశనం అయ్యేది అంతర్గత శత్రువులతోనే. అంతర్గత శత్రువులే ఆయా దేశాలకు ఎక్కువ హాని చేసింది...

శరణార్థుల పేరుతో...మానవత్వం పేరుతో...రాక్షస మత విద్వేషులను లోపలికి పిలిపించి సత్కరించింది...ఆ దేశపు అంతర్గత శత్రువులే కదా...లేదా వాళ్ల ఒత్తిడులే కదా...

స్వయంగా తమ దేశం నాశనం అయిపోవాలని కోరుకున్న మూకలే కదా అవి...

ఒకే మతం అయినా ఇరాన్ ఇరాక్ లో మధ్య యుద్ధాన్ని ఆపుకోలేదే...

అరబ్బు దేశాలన్నీ ఒకే సార్వభౌమాధికారం క్రింద ఉండటం లేదే...

క్రైస్తవ దేశాలన్నీ ఒకే విధమైన బైబిలు రాజ్యాంగాన్ని ఫాలో అవడం లేదే...

కమ్యూనిస్టు దేశాలు ఒకటిగా లేవు కదా...

అంటే వాళ్ళని మతం గానీ...సిద్ధాంతం గానీ ఒకటిగా ఉంచలేక పోతున్నాయి...

రష్యా ఎలా మీదకు తెచ్చుకుని కొంపముంచుకుందో...అమెరికా కూడా సమీప భవిష్యత్తుల్లో అదే స్థితికి జేరుతుంది...

రష్యా పదిహేడు ముక్కలైంది...

అమెరికాలో బోకిజం తారాస్థాయిలో ఉంది...కడుపుబ్బా ఉదార వ్యాధి ముదిరి పోయి ఉంది...

తనను తాను పేల్చుకుని విధ్వంసం సృష్టించగలిగిన స్వయం విచ్ఛేదక కమ్యునిజం జడలు విప్పుకుని నాట్యం చేస్తోంది.

ఆశ్చర్యంగా అఖండంగా భారత్ మాత్రమే వేల సంవత్సరాలు మనుగడ సాగించింది.

కారణం మనను కలిపి ఉంచింది...రాజకీయ సార్వభౌమత్వం కాదు...సాంస్కృతిక సార్వభౌమత్వం.

అందుకే ఏ మూలకు వెళ్లి చూసినా...సనాతన ధర్మ ప్రేరణతో నిర్మించిన కట్టడాలు...నిర్మించుకున్న రాజ్యాంగ శాసనాలు కనపడతాయి...

ఇప్పుడు రాష్ట్రాలు ఉన్నట్టు...అధికారిక రాజకీయ విభజన కనపడేది...అంతే

ఈ స్ట్రక్చర్ ను వాళ్ల మూసలో పెట్టి అర్థం చేసుకోవాలంటే కోట్ల జన్మలు ఎత్తాలి పాశ్చాత్యులు...

అందుకే వాళ్ల గొడవల్లో మన ఇంట్లో వాళ్ళు ఎవరికి మద్దతు ఇస్తున్నారో చూస్తే...కథలు తెలిసిపోతాయి...

యుద్ధ సమయాల్లోనే ద్రోహులు తెలుస్తారు. ఇప్పటికే తెలిసారు...

కేవలం దాన్ని అభిప్రాయ భేదంగా చూడకూడదు...

లెక్కపెట్టి వాళ్ళని తొక్కుకుంటూ వెళ్ళాలి...

లేకపోతే మరో లెబనాన్...యూరోప్ దేశాల్లా తయారవుతుంది మన దేశం...

ఇప్పటికే భారత్ ముక్కలు అవడానికి ఈ శక్తులే కారణం...

ఇంకో వైపు ఆ యుద్ధాలు జరిగితే మనకు ఆర్థిక లాభం...

కచ్చితంగా రాక్షస శక్తులు అంతం అవుతాయి...

ఈ యుద్ధాలు కొనసాగితేనే కాబోయే అగ్రదేశంగా మనకి లాభం...

ఒకోసారి అశుభ లాభాలు కూడా పొందాలి...దేశం విషయంలో తప్పలేదు...!


దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

ఈ-టెండరు నోటీస్ నెం. సీఏఓ/సిఓఎన్/ఎస్‌సి/01/2024-క్యాపిటల్ పనులు తేది. 03.10.2024

PUB/0985

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనుల కొరకు తేది : 01-11-2024 గం. 15.00 ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

వ.నెం.: 01 టెండరు నోటీస్ నెం.: సిఓఎన్‌ఎస్‌టి-సీఏఓ-ఆర్ఎస్‌పి-24-001 పని పేరు : దక్షిణ మధ్య రైల్వే అంతయూ చూచుటకు ఒక జనరల్ కన్సల్టెంట్‌ను సీఏఓ/సిఓఎన్/రోడ్డు సేఫ్టీ ఆఫీస్ మరియు ఫీల్డ్ ఆఫీసుల కొరకు ఒక జనరల్ కన్సల్టెంట్‌ను నియమించు నిమిత్తం ప్రతిపాదనలు (ఆర్ఎఫ్‌పి) ఆహ్వానిస్తూ ప్రకటన. అంచనా టెండరు విలువ రూలలో : (రూ): 25,12,77,696.00/- ధరావత్తు : (రూ): 14,06,400.00 పూర్తి చేయు కాలము (నెలల్లో) : 48 నిర్వహణ కాలము (నెలల్లో) : లేదు

1. టెండరుదారులు ఈ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
2. ఔత్సాహిక టెండరుదారులందరూ తమ ధరావత్తును ఆన్‌లైన్ చెల్లింపులు/బిజి ద్వారా మాత్రమే చెల్లించవలసిందిగా కోరడమైనది.
3. ఎట్టి కారణములు చూపకనే పై టెండరును రద్దు చేయు అధికారమును రైల్వే పొందుపరచుకొనియున్నది.
4. ఔత్సాహిక టెండరుదారులందూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపును పొంది టెండరుతో సహా సమర్పించవలెను.

డిప్యూటీ. చీఫ్ ఇంజనీర్/ కనస్ట్రక్షన్/ ఆర్ఎస్‌పి/సికింద్రాబాద్

ఈ-టెండరు నెం. ఈఎల్ఎస్-బిజెడ్ఏ-ఈటీఎన్-14-2024-25 తేది : 03.10.2024

PUB/0990

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనుల కొరకు తేది : 25-10-2024 గం. 15.00 ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

వ.నెం.: 01 టెండరు నెం.: బి/ఈ.221/టిఆర్ఎస్/ఆర్‌సి/517 ఈ-టెండరు నెం. ఈఎల్ఎస్-బిజెడ్ఏ-ఈటిఎన్- 14-2024-25 తేది. 03.10.2024 పని పేరు : విజయవాడ ఎలక్ట్రిక్ లోకోషెడ్ వద్ద ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ల యొక్క రూఫ్ మౌంటెడ్ క్యాబ్ ఎయిర్ కండీషనర్‌లు రెండు సంవత్సరముల కాలం పాటు వార్షిక మరమ్మత్తుల కాంట్రాక్టు. అంచనా విలువ: (రూ): 42,50,398.35/- ధరావత్తు : (రూ): 85000/- పూర్తి చేయు కాలము : 24 నెలలు (రెండు సంవత్సరాలు) టెండరు డాక్యుమెంట్ వెల (రూ): 0 టెండరు మూసివేయు తేదీ మరియు సమయం: 25.10.2024 గం. 15.00లకు

1) ఔత్సాహిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏవైనా సవరణలు/ మార్పులు చేయబడినవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది

ఎస్ఆర్.డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (టిఆర్ఎస్), ఈఎల్ఎస్, విజయవాడ

A1262

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


# పర్యాటక అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ లో త్వరలో గోల్ఫ్ కోర్స్

## అమరావతిలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు చర్యలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో ఆంధ్రప్రదేశ్ లో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం విశాఖపట్నం లోని ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో వైజాగ్ ఓపెన్ చాంపియన్‌షిప్ టోర్నీ -2024 విజేతలకు బహుమానాలు అందజేసే కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టోర్నమెంట్ విజేత అంగద్ చీమా, రన్నరప్ అమాండ్ ఆర్ట్ లను మంత్రి కందుల దుర్గేష్ అభినందించి ప్రైజ్ మనీ అందజేశారు. ఆంధ్రప్రదేశ్లో క్రీడలు వెలుగొందాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో అమరావతిలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు స్పష్టం చేశారు.

ప్రొఫెషనల్ గోల్ఫు ను ప్రోత్సహించే ఉద్దేశంతో విశాఖ ఈస్ట్ పాయింట్ గోల్డ్ క్లబ్ వేదికగా ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఇండియా(పీజీటీఐ) ఆధ్వర్యంలో అక్టోబర్ 2 న లాంఛనంగా ప్రారంభం అయిన 'వైజాగ్ ఓపెన్ గోల్ఫ్ 2024' నేషనల్ టోర్నమెంట్ నేటితో ముగిసింది. దేశ విదేశాలకు చెందిన వందలాది మంది క్రీడాకారులు, ప్రొఫెషనల్స్‌తో పాటు ఔత్సాహికులు ఇందులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రతీ క్రీడాకారుడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలని, క్రీడలు జీవితంలో భాగం కావాలని సూచించారు. ప్రతీ ఒక్కరు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. భారతదేశంలోని అత్యున్నత స్థాయి ప్రొఫెషనల్ గోల్ఫు ను ప్రదర్శించే పీజీటీఐ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ ను సమర్థవంతంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ టోర్నీతో దేశ, విదేశీ అగ్రశ్రేణి ఆటగాళ్లను ఆకర్షించడం ద్వారా ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందన్నారు.ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ (%జు+జ%) విశాఖపట్నంతో పాటు భారతదేశంలో ప్రొఫెషనల్ గోల్ఫ్ ను అధికారికంగా మంజూరు చేసే సంస్థ అన్నారు. గోల్ఫ్ ఆటను మెరుగుపరిచే లక్ష్యంతో సేవలను అందించడంపై దృష్టి పెట్టే ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక గోల్ఫ్ కోర్స్ అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర




విభజన తర్వాత గోల్ఫ్ కోర్స్ కు ఇది వేదిక అయిందని వెల్లడించారు. ఇటువంటి టోర్నీ ద్వారా విశాఖ పర్యాటకాభివృద్ధి సాధిస్తుందన్నారు. కష్టతరమైన ఈ టోర్నీని నిర్వహించిన నిర్వాహకులకు ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు. ఈ టోర్నీలో సత్తాచాటిన వారు ప్రైజ్ మనీ పొందటంతో పాటు తమ ర్యాంకింగ్ ను మెరుగుపర్చుకునేందుకు, అంతర్జాతీయ టోర్నీలో అర్హత సాధించేందుకు దోహదపడుతుందని మంత్రి దుర్గేష్ వివరించారు.

కార్యక్రమంలో ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) సీఈవో ఉత్తమ్‌సింగ్ మండే, డైరెక్టర్ వికాస్ సింగ్, ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ కార్యదర్శి ఎంఎస్ఎన్ రాజు, రామకృష్ణ, దేశ విదేశీ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ మెడికల్ ఆఫసర్ ఇంచార్జికి విజయ రెసిడెన్సి హొటల్ పై పిర్యాదు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విజయ రెసిడెన్సి హొటల్ వ్యర్థ పదార్థాలను విడుదల చేసే కాలువ మార్గాన్ని విజయ రెసిడెన్సి ఎదురుగుండా పెద్ద కాలువ నుండి తీసివేసి విజయ రెసిడెన్సి పక్క రోడ్డులో గల శ్రీ సత్యసాయి మందిరం ఎదురుగా ఉన్నటువంటి ఒక అడుగు కాలువలోకి వ్యర్థాలను మళ్లించడం వలన సత్యసాయి మందిరానికి వచ్చే భక్తులు, వ్యాపారం పని మీద ఈ ప్రాంతానికి వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారని ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ అనకాపల్లి అధ్యక్షుడు కోరిబిల్లి పరి అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఇంచార్జ్ వి.కే దొరకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఈ వ్యర్థాలు వలన రోగాలు ప్రభలు తాయని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణం అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ దొర ఈ విషయమై స్పందించి సమస్యను పరిష్కరించాల్సిందిగా



పరి కోరారు.

## సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో అధునాతన సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాల పై అంతర్జాతీయ సెమినార్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో నేడుఅధునాతన సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాల పై వృక్షశాస్త్రం, బయోటెక్నాలజీ, వ్యవసాయం మరియు గ్రామీణ అభివృద్ధి విభాగాల అధ్వర్యంలో అంతర్జాతీయ సెమినార్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజీ.పి.డి తెలిపా రు. కళాశాల సెమినార్ హాల్‌లో 5 అక్టోబర్ 2024న ఉదయం 9:00 గంటలకు ముఖ్య అతిథి గాడాక్టర్ అబ్రహం వర్గీస్ ,డైరెక్టర్ - నావల్ సైన్స్ & టెక్నలాజికల్ లాబొరేటరీ, విశాఖపట్నం విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.

ప్రిన్సిపాల్ సిస్టర్ షైజీ మాట్లాడుతు, సైన్స్ అండ్ టెక్నాలజీలో కాలానుగుణముగా వచ్చిన మార్పులు, సెమినార్‌లో పాల్గొనే వారి అభిప్రాయాలు మరియు అధునాతన ఆవిష్కరణలను అందరూ పంచుకోవటానికి ఈ




సెమినార్ వేదికని అన్నారు. ముగింపు సభ కి ముఖ్య అతిథి గా గీతమ్ కళాశాల డా. పి. శాంతిలత, Associate Professor, GIS, GITAM (University విచ్చేసి జ్ఞాపికలు ప్రమాణపత్రాలు అందజేసారు... వివిధ సంస్థల నుంచి 100 పై గా పాల్గొన్నారు.సెమినార్ కన్వీనర్ డా.ఎం.పద్మ సుందరి, కో-కన్వీనర్లు డా.ఎ.వీరబ్రహ్మం, మిస్. ఎల్.ఊర్మిళ, సిస్టర్ హేమ, డా.అరుణాదేవి, డా.ఇ.హరిణి, డా.పి.కె.జయలక్ష్మి, డా.ఎస్.నాగరాజు, సాయి దీపిక, డి.శ్వేత తదితరులు పాల్గొన్నారు.



ఐఐపీఈ ఇన్స్టిట్యూట్‌లో ఇంట్రా మ్యూరల్స్ నిర్వహించారు. ఇందులో పలు రకాలు ఆటలు. అందులో ముఖ్యంగా ఫుట్బాల్, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్, బాస్కెట్బాల్ మొదలైనవి నిర్వహించారు. ఈ ఇంట్రా మ్యూరల్స్ గేమ్స్ లో యూనివర్సిటి డైరెక్టర్, రిజిస్టర్, డివై రిజిస్టర్ మరియు పిడి ఇందులో పాల్గొన్నారు.

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)**

# నేడు జర్నలిస్టుల దసరా సంబరాలు

## అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఉదయం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం విజయదశమి(దసరా) సంబరాలును అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్టు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షుడు పి.నారాయణ్ తెలిపారు. ఈ మేరకు శనివారం డాబాగార్డెన్స్ వద్ద ఒక ప్రైవేట్ హెటల్‌లో మూడు యూనియన్ల కార్యవర్గాలు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా సంబరాలు ఏర్పాట్లపై వీరంతా చర్చించారు. అనంతరం ఇందుకు సంబంధించిన వివరాలను గంట్ల శ్రీనుబాబు, నారాయన్‌లు వెల్లడించారు. ఆదివారం ఉదయం అల్పహారంతో దసరా సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం నగరానికి చెందిన వివిధ సంస్థల కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక లక్కీడిప్‌ను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం విందు భోజనంతో పాటు మిఠాయిల పంపిణీ కార్యక్రమాన్ని కూడా



నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు దసరా సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని వీరు కోరారు. ఈ సమావేశంలో బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరరావు, మధన్, ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ.సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, పితాని ప్రసాద్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్‌మోహన్, శ్రీనివాసరావుతో పాటు ఆయా కార్యవర్గాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# రాష్ట్రంలో మహిళల పాలిట చీకటి పాలన : వరుదు కళ్యాణి ఫైర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పుంగనూరులో గత ఆదివారం అదృశ్యమైన అసిఫియా అంజుమ్ అనే ఏడేళ్ల బాలిక సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో శవమై తేలేదాక పోలీసులు కనిపెట్టలేకపోయారని, ఫిర్యాదు అందినప్పుడే పోలీసులు సరైన రీతిలో స్పందించి ఉంటే ఈరోజు తల్లిదండ్రులకు కడుపుకోత ఉండేది కాదని వైఎస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆవేదన వ్యక్తం చేశారు. అసిఫియా శరీరంపై గాయాలున్నాయని, పాపకు రక్తస్రావం జరిగిందని తల్లిదండ్రులు చెబుతుంటే, పోలీసులు మాత్రం ఏ దర్యాప్తు చేయకుండానే కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆక్షేపించారు. సీఎం సొంత జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన జరిగినా, మహిళా హెూం మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళల పాలిట చీకటి పాలన అన్న వరుదు కళ్యాణి, కూటమి నాలుగు నెలల పాలనంతా ఆడవారికి చీకటి రోజులేనని అభివర్ణించారు.

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగితే, క్షణాల్లో స్పందించిన సీఎం, ప్రత్యేక హెలికాప్టర్‌లో డీజీపీ, సీఐడీ చీఫ్, రెవెన్యూ స్పెషల్ సెక్రటరీలను పంపించారని గుర్తు చేసిన ఎమ్మెల్సీ, ఆ మాత్రం తగలబడిన పేపర్లకున్న విలువ బాలిక ప్రాణాలకు లేదా అని నిలదీశారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో బాలికను చంపేసి నదిలో పడేస్తే ఇంతవరకు పోలీసులు కనీసం మృతదేహాన్ని కూడా కనిపెట్ట లేకపోయారన్న ఆమె, ఇది ఆడవారిని అంతమొందించే ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో మహిళలు, యువతుల రక్షణలో దిశ యాప్ ఒక కవచంలా పని చేసిందన్న వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, దిశ పోలీసులు కూడా అత్యుత్తమ సేవలందించారని చెప్పారు. హెూం మంత్రి సొంత నియోజకవర్గంలో ఆమె అనుచరులు ఇద్దరు మహిళలను దారుణంగా హింసిస్తే, తిరిగి బాధితులపైనే కేసులు పెట్టిన గొప్ప ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. యలమంచలి నియోజకవర్గం రాంబిల్లి మండలంలో దర్శిని అనే మహిళను సురేష్ అనే యువకుడు చంపేసినా హెూంమంత్రికి చీమకుట్టిన్నయినా లేదన్నారు. ఆ ప్రాంతానికి సన్మానానికి వెళ్లింది తప్ప, బాధితురాలి కుటుంబాన్ని కనీసం పరామర్శించలేదని తెలిపారు. గత వారం పుంగనూరులో బాలిక అదృశ్యమైనప్పుడు అక్కడే ఉన్న పవన్ కళ్యాన్.. ఆ ఘటనపై స్పందించి ఉంటే బాలిక ప్రాణాలు దక్కేవన్నారు.

మంత్రి లోకేశ్ సొంత నియోజకవర్గంలో మూడు ఘటనలు, కొవెలకుంట్లలో మతి స్థిమితం లేని ఆడపిల్లపై అత్యాచారం,




గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో రహస్య కెమెరాల ఘటన.. ఇలా మహిళలపై రోజుకో దాడి జరుగుతూనే ఉంటే.. కాపాడమని చెప్పుకోవడానికి ఒక్క వ్యవస్థయినా రాష్ట్రంలో ఉందా అని ఎమ్మెల్సీ నిలదీశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అని చెప్పుకొంటున్నారు కానీ, ఆడపిల్లల ప్రాణాలకే గ్యారెంటీ లేదని ఆమె స్పష్టం చేశారు. ఇది మంచి ప్రభుత్వం కానేకాదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు వైయస్సార్‌సీపీ అండగా ఉంటుందన్న వరుదు కళ్యాణి, ఈనెల 9న పుంగనూరులో బాధిత కుటుంబాన్ని జగన్‌గారు పరామర్శిస్తారని తెలిపారు.

# నాలుగో రోజు లలితాదేవి

**శ్లోకం: ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం, బింబాధరం పృథులమౌక్తిక శోభినాసమ్ఆకర్ణదీర్ఘనయనం మణికుండలాఢ్యం, మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్!**



త్రిపురాత్రయంలో లలితాదేవి రెండో శక్తి. దేవీ ఉపాసకులకు ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపంలో ఐదో రోజున దర్శనమిస్తుంది. లక్ష్మీ సరస్వతులు ఇరువైపులా నిలబడి వింజామరలు వీస్తుండగా శ్రీచక్ర అధిష్ఠాన శక్తిగా కొలువుదీరుతుంది. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించి భక్తులకు వరాలిస్తుంది. లలితాదేవి విద్యా స్వరూపిణి. మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది. దేవి అనుగ్రహం కోసం సువాసినీ పూజ చేయాలి. సమస్త సుఖాలు ప్రసాదించే శక్తి స్వరూపిణి లలితాదేవి.

# తల్లి ఊబకాయం బిడ్డలకు చేటు



ఆస్ట్రేలియాతో పాటు ఇతర సంస్థలకు చెందిన పరిశోధకులు 42 అధ్యయనాలను సమీక్షించారు. సుమారు 36 లక్షల మాతా, శిశు జంటల వివరాలను పరిశీలించారు. గర్భధారణ సమయంలో మహిళల్లో ఊబకాయం మూలంగా పిల్లల్లో ఏడీహెచ్‌డీ ముప్పు 32% పెరుగుతున్నట్టు, ఆటిజమ్ ముప్పు రెట్టింపవుతున్నట్టు గుర్తించారు. అలాగే గర్భం ధరించటానికి ముందు అధిక బరువు, ఊబకాయం మూలంగా ఏడీహెచ్‌డీ ముప్పు వరుసగా 18%, 57% అధికంగా ఉంటున్నట్టు తేలింది. ఆటిజమ్ విషయానికి వస్తే- గర్భధారణకు ముందు అధిక బరువుతో 9%, ఊబకాయంతో 42% ఎక్కువగా ఉంటున్నట్టు బయటపడింది. ఈ పిల్లలకు ప్రవర్తన సమస్యలు వచ్చే అవకాశం 30%, తోటివారితో కలవలేకపోయే ముప్పు 47% అధికమనీ వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా సంతానం కనే వయసులో ఉన్న మహిళల్లో ఊబకాయం, పిల్లల్లో ఏడీహెచ్‌డీ వంటి సమస్యలు ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లల మానసిక ఆరోగ్యం మీద ఊబకాయం దీర్ఘకాల ప్రభావాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని పరిశోధకులు చెబుతున్నారు.

గర్భధారణకు ముందు, గర్భం ధరించిన సమయంలో ఊబకాయం గల మహిళలకు పుట్టే పిల్లలకు ఆటిజమ్, ఏడీహెచ్‌డీ వంటి నాడీ అభివృద్ధి సమస్యల ముప్పు పెరుగుతున్నట్టు తాజాగా బయటపడింది. ఏడీహెచ్‌డీ పిల్లల్లో ఏకాగ్రత లోపిస్తుంది. కాసేపు అయినా దేని మీదా శ్రద్ధ పెట్టరు. అతి చురుకు దనంతో ప్రవర్తిస్తుంటారు. ఇక ఆటిజమ్ పిల్లలైతే ఒకే విధంగా పనులు చేస్తుంటారు. ఇతరులతో మాట్లాడటం, కలవటంలో ఇబ్బంది పడతారు. ఇవి ఎందుకొస్తాయనేది కచ్చితంగా తెలియదు గానీ కారణాలను అన్వేషించటానికి శాస్త్రవేత్తలు చాలాకాలంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే యూనివర్సిటీ ఆఫ్ సౌత్

# B12 లోపిస్తే బోలెడు అనారోగ్యాలు

వాస్తవానికి విటమిన్ బి12 మానవ శరీరంలోనే తయారవుతుంటుంది. అయితే ప్రస్తుత కాలంలో మారిన జీవశైలి తిండి అలవాట్లతో చాలా మందిలో ఇది అవసరమైన మేరకు సక్రమంగా తయారు కావటం లేదని డాక్టర్లు చెబుతున్నారు. ఈ క్రమంలో దేశంలోని 60 శాతానికి మందికి పైగా ప్రజల్లో విటమిన్ బి12 లోపం ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే దీని డెఫిషియన్సీ కారణంగా ప్రజలు అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ విటమిన్ వివిధ శరీర రోజువారీ విధులకు కీలకం.

విటమిన్ B12 లోపం వల్ల ముందుగా రక్తహీనత సమస్యలు ఎదురవుతుంటాయి. ఇది అలసట, బలహీనతకు దారితీస్తుంది. అలాగే రెండవ అతిపెద్ద సమస్య న్యూరాలజీకి సంబంధించిన సమస్యలే. వాస్తవానికి మానవ శరీరంలో నరాల ఆరోగ్యానికి B12 చాలా ముఖ్యమైనది. ఈ విటమిన్ లోపం తలెత్తినప్పుడు తిమ్మిరి, జలదరింపు, బ్యాలెన్స్ సమస్యలు, జ్ఞాపకశక్తి సమస్యలు వంటి లక్షణాలను కలిగిస్తుంది. ఏకాగ్రతతో ఇబ్బందులు సైతం ఎదురవుతాయి. విటమిన్ లోపం డిప్రెషన్, మూడ్ స్వింగ్స్ వంటి సమస్యలకు దారితీస్తుంది.

విటమిన్ బి12 కారణంగా జీర్ణ సమస్యలు ఎదురవుతుంటాయి. లోపం విరేచనాలు, మలబద్ధకం కు కారణం అవుతుంటుంది. నాలుక వాపు, నోటిపూత, దృష్టి లోపం వంటి సమస్యలు ఎదుర్కొంటుంటారు. విటమిన్ లోపించటంతో హోమోసిస్టీన్ స్థాయిలను పెంచడానికి దారితీయవచ్చు. ఇది గుండె జబ్బులకు ప్రమాద కారకంగా మారుతుంది. అయితే విటమిన్ బి12 ఎక్కువగా మాంసాహారం, చేపలు, గుడ్లు, పాల ఉత్పత్తులు వంటి వాటి ద్వారా ఆహారం రూపంలో తీసుకునేందుకు వెసులుబాటు ఉంటుంది. అయితే ఇక్కడ శాఖాహారులకు ఒక అద్భుతమైన ఆప్షన్ ఉందని చాలా మందికి తెలియదు అదే మామిడి టెంక లోపల ఉండే విత్తనం పొడి.

## అయిదవ రోజు
# సరస్వతీదేవి

**శ్లోకం: యా కుందేందు తుషార హార ధవళా యాశుభ్ర వస్త్రాన్వితా, యా వీణా వరదండ మండితకరా యా శ్వేత పద్మాసనా, యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిర్దేవైస్సదా పూజితా, సామాంపాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా.**



శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రానికి చాలా విశిష్టత ఉంది. జగన్మాత చదువుల తల్లి సరస్వతీ రూపంలో దర్శనమిచ్చే రోజు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీని పురాణాలు అభివర్ణించాయి. శ్వేతపద్మాన్ని ఆసనంగా అధిష్టించి, వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను దూరం చేస్తుంది. త్రిశక్తి రూపాల్లో సరస్వతి మూడో శక్తి రూపం. సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవత. ఈ తల్లిని ఆరాధించడం వల్ల బుద్ధి వికాసం, విద్యాలాభం కలుగుతాయి.

# కుజుడి అనుగ్రహం ఇలా లభిస్తుంది !

కుజదోషం అనే మాట వినగానే ఎవరైనా సరే ఆందోళనకి లోనవుతారు. ఎందుకంటే కుజదోషం అలాంటి ఇబ్బందులకు ... బాధలకు గురిచేస్తూ వుంటుంది. ఆ కష్టాలను తట్టుకుని నిలబడటం అంతతేలికైన పనికాదు. అందువలన ఆ దోషం నుంచి ఎలా బయటపడాలనే విషయంగా అంతా తీవ్రంగా ఆలోచన చేస్తూనే వుంటారు. కుజుడినే మంగళుడు అంగారకుడు అనే పేర్లతో పిలుస్తుంటారు.

కుజుడు చతుర్భుజుడై .. ఎర్రని వస్త్రాలను ధరించి 'పొట్టేలు' వాహనాన్ని అధిష్ఠించి వుంటాడు. కుజదోషం నుంచి విముక్తిని పొందాలనుకునేవాళ్లు ఆయనని శాంతింపజేయడానికి వివిధరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి కుజుడి గురించి ఆసక్తికరమైన కథనాలు వినిపిస్తూ వుంటాయి. కుజుడు శిశువు దశలో వున్న సమయంలో, ఆ శిశువును భూదేవి చేరదీసి పెంచడం జరిగిందని చెప్పబడుతోంది. ఈ కారణంగా ఆయనని 'భౌముడు' అనే పేరుతో కూడా పిలుస్తుంటారు.

తల్లిగా ఆదరించిన పృథ్వీ ... కుజుడికి అధిదేవతగా చెప్పబడుతోంది. ఇక అధిష్ఠాన దేవతగా సుబ్రహ్మణ్య స్వామి చెప్పబడుతున్నాడు. ఈ కారణంగా ఇటు భూదేవిని పూజించినా, అటు సుబ్రహ్మణ్య స్వామిని భక్తి శ్రద్ధలతో ఆరాధించినా కుజుడు శాంతిస్తాడు. ఆయన ఎప్పుడైతే శాంతిస్తాడో అప్పుడు కుజుడిని నుంచి వస్తోన్న ప్రతికూల ఫలితాలు తగ్గుతూ పోతాయి. అందువలన కుజదోషంతో బాధపడుతోన్నవాళ్లు భూదేవినిగానీ ... సుబ్రహ్మణ్యస్వామినిగాని పూజించడం వలన ఆశించిన ఫలితం కనిపిస్తుంది.

# కీళ్ల నొప్పులు ఉన్న వారు ఈ సూప్ తాగితే చాలు

కీళ్ల నొప్పులు అనేది వయస్సుతో పాటు, ఆర్థ్రైటిస్ వంటి వ్యాధుల కారణంగా వచ్చే ఒక సాధారణ సమస్య. ఇలాంటి సందర్భాలలో బోన్ సూప్ తాగడం అనేది మంచి పరిష్కారంగా సూచించబడుతుంది. బోన్ సూప్ ఒక పోషకమైన మరియు ఆరోగ్యకరమైన ఆహారం, ఇది కీళ్లకు నిత్యం కావలసిన కొంత పుష్కల పోషణను అందిస్తుంది. ఇది మన శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

**బోన్ సూప్‌లో ఉండే ముఖ్యమైన పోషకాలు:**

కోల్లాజెన్: బోన్ సూప్‌లో సహజసిద్ధంగా ఉండే కోల్లాజెన్ కీళ్లను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. కీళ్ల వ్యాధులలో ప్రధాన సమస్యగా ఉండేది కాడ్ల పరిమాణం తగ్గిపోవడమే. కోల్లాజెన్ తాగడం వల్ల కీళ్లల్లో పునర్నిర్మాణం జరుగుతుంది, దాంతో **కీళ్లలో ఉన్న రాపిడి తగ్గుతుంది.**

**గ్లూకోసమైన్ , కాండ్రోయిటిన్:** ఇవి కూడా బోన్ సూప్‌లో సహజంగా లభ్యమయ్యే పదార్థాలు, ఇవి ఆర్థ్రైటిస్ చికిత్సలో ఎక్కువగా ఉపయోగిస్తారు. కీళ్లలో నొప్పి తగ్గించడంలో , కీళ్లను పునరుద్ధరించడంలో ఇవి ముఖ్య పాత్ర పోషిస్తాయి.

**కేల్షియం, మాగ్నీషియం మరియు ఫాస్ఫరస్:** ఈ ఖనిజాలు బోన్ సూప్‌లో లభిస్తాయి, ఇవి ఎముకల ఆరోగ్యానికి, కీళ్ల కండరాల బలం పెంచడానికి సహాయపడతాయి. కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉన్నప్పుడు, ఎముకల బలహీనత ఒక ప్రధాన సమస్యగా ఉండవచ్చు. కేల్షియం మరియు ఇతర ఖనిజాలు ఎముకలను మృదువుగా మరియు బలంగా ఉంచుతాయి.

ప్రోటీన్: బోన్ సూప్‌లో ఉండే ప్రోటీన్ కీళ్లకు అవసరమైన పదార్థాలను అందిస్తుంది. కీళ్ల కండరాల పునర్నిర్మాణం కోసం ప్రోటీన్ ముఖ్యం.

**కీళ్ల నొప్పులను తగ్గించడం:** కీళ్ల నొప్పులను తగ్గించడంలో బోన్ సూప్ చాలా సహాయపడుతుంది, ఎందుకంటే ఇందులో ఉండే గ్లూకోసమైన్, కాండ్రోయిటిన్, మరియు కోల్లాజెన్ కీళ్ల ను పునరుద్ధరించడంలో సహాయపడతాయి.


ఎముకల ఆరోగ్యం: ఎముకల బలహీనత, అస్తమానం వంటి వ్యాధులను తగ్గించడంలో బోన్ సూప్ మంచి సహాయకారి. ఇందులో ఉండే కాల్షియం మరియు మెగ్నీషియం ఎముకల బలాన్ని పెంచుతాయి.

తేలికగా జీర్ణం అవుతుంది: బోన్ సూప్ తేలికగా జీర్ణం అయ్యే పదార్థం, ఇది రోగులు, పెద్దవాళ్ళకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. ఇది కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం పొందటంలో సహాయపడుతుంది.

ఆరోగ్యకరమైన చర్మం మరియు జుట్టు: బోన్ సూప్‌లో ఉన్న కోల్లాజెన్ కేవలం కీళ్లకే కాదు, చర్మం మరియు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిదిగా పనిచేస్తుంది.

**ఎన్ని సార్లు తాగాలి?**

బోన్ సూప్ ని రోజుకి ఒకసారి లేదా రెండు సార్లు త్రాగడం మంచిది. రోజుకు కనీసం ఒక కప్పు బోన్ సూప్ తీసుకుంటే, కీళ్ల నొప్పులు తగ్గడంలో, మరియు ఎముకల బలహీనత సమస్యలు తగ్గడంలో సహాయపడుతుంది.



# జ్ఞానభక్తి.. ప్రేమభక్తి..

ముగ్గురు స్నేహితులు అడవిలో నడుస్తున్నారు. హఠాత్తుగా పెద్దపులి ఎదురుపడ్డిది. మొదటి వ్యక్తి భయపడిపోతూ 'మిత్రులారా! మనకు కాలం తీరిపోయింది.

ముగ్గురు స్నేహితులు అడవిలో నడుస్తున్నారు. హఠాత్తుగా పెద్దపులి ఎదురుపడ్డిది. మొదటి వ్యక్తి భయపడిపోతూ 'మిత్రులారా! మనకు కాలం తీరిపోయింది. ఇక బతికి బట్టకట్టటం అసాధ్యం' అని నీరుగారిపోయాడు. రెండో వ్యక్తి 'భయపడాల్సిన పనిలేదు, భగవంతుడున్నాడు. ఆయన్ని ప్రార్థిస్తే తప్పకుండా మనల్ని రక్షిస్తాడు' అని భరోసా ఇచ్చాడు. మూడో వ్యక్తి జోక్యం చేసుకుని 'ఇంత చిన్న విషయానికి భగవంతుణ్ణి ఎందుకు ఇబ్బంది పెట్టాలి? ఇదిగో ఈ చెట్టునెక్కి ప్రాణాలు కాపాడుకుందాం!' అన్నాడు. గృహస్థభక్తులకు ఈ కథను చెప్పిన రామకృష్ణపరమహంస 'కాలం తీరిపోయింది' అని ప్రాణాలపై ఆశలు వదులుకున్న వ్యక్తి నాస్తికుడు. అతడికి భగవంతుడి ఉనికే తెలియదు. ప్రార్థించి రక్షణ కోరదామన్న వ్యక్తిది జ్ఞానభక్తి. భగవంతుడు ఉన్నాడని, సర్వవ్యాపి అయిన ఆయనే మనల్ని కాపాడతాడని తెలిసినవాడతను. పరమాత్మను ప్రేమిస్తూ, తనను రక్షిస్తాడన్న నమ్మకం ఉన్నప్పటికీ, ఆయన్ను కష్టపెట్టకూడదన్న భావనతో స్వప్రయత్నానికి కూడా ప్రాధాన్యం ఇచ్చేవాడిది ప్రేమభక్తి' అంటూ వివరించారు. సాధారణ భక్తుల్లో చాలామంది జ్ఞానభక్తుల విభాగంలోకి, బృందావన గోపికల వంటివారు ప్రేమభక్తుల వర్గంలోకి వస్తారని ప్రవచించారు. జ్ఞాన భక్తులు పరమాత్మ రాజ ప్రాసాదం వరకు వెళ్లగలరు. కానీ ప్రేమభక్తి ఉన్నవాళ్లు ఆయన అంతఃపురంలోకి కూడా ప్రవేశించగలరని పరమహంస స్పష్టం చేశారు.

# ఒంటికి నీరు

మన శరీరంలో మూడింటి రెండొంతులు నీరే. అన్ని కణాలూ పనిచేయటానికిది అవసరం. లాలాజలం, రక్తం, మూత్రం, చెమట వంటి అన్ని ద్రవాలకూ నీరే ఆధారం. అందువల్ల తగినంత నీరు తాగటం ముఖ్యం. అతిగా దాహం వేయటం, తలనొప్పి రావటం ఒంట్లో నీటిశాతం తగ్గిందనటానికి సంకేతాలు. నీరు తగ్గితే నోరు, చర్మం ఎండిపోతాయి. నీటిని పట్టి ఉంచే ప్రయత్నంలో మూత్రం ముదురు రంగులోకి మారుతుంది. నీటి శాతం మరీ తగ్గితే తికమక, స్పృహ తప్పటం, మూత్రం రాకపోవటం, గుండె వేగం పెరగటం, శ్వాస సరిగా ఆడకపోవటం వంటివి తలెత్తుతాయి. ఇలాంటి తీవ్రమైన పరిస్థితి రాకుండా ముందు నుంచే తగినంత నీరు తాగేలా చూసుకోవాలి. దాహం వేయటానికి ముందే నీటి శాతం తగ్గుతూ వస్తుంది. కాబట్టి దాహం వేయకపోయినా అప్పుడప్పుడూ కాసిన్ని నీళ్లు తాగాలి.

# వనభోజన ఫలితం

శివకేశవులకు ఎంతో ఇష్టమైన మాసంగా కార్తీకమాసం చెప్పబడుతోంది. ఈ మాసంలో వనభోజనాలకు వున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. కార్తీకమాసంలో ఉసిరి చెట్టును పూజించి నైవేద్యాలు సమర్పించి దానిని ప్రసాదంగా స్వీకరించాలని శాస్త్రం చెబుతోంది. ఈ విధంగా చేయడం వలన 'అశ్వమేధయాగం' చేసిన ఫలం లభిస్తుందని అంటారు.

ఈ కారణంగానే పల్లెల్లోనూ ... పట్నాల్లోనూ చుట్టుపక్కల వారంతా కలిసి కార్తీక మాసంలో వనభోజనాలకు వెళుతుంటారు. వనభోజనాల వలన మానసిక పరమైన ప్రశాంతత లభించడమే కాకుండా, శ్వాస సంబంధమైన వ్యాధుల బారినపడకుండా వుండటం జరుగుతుంది. ఇక వనభోజనాల కారణంగా పాపాలు ... శాపాలు కూడా నశించి, ఉన్నతమైన స్థితి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. అందుకు నిదర్శనంగా 'దేవదత్తుడు' అనే బ్రాహ్మణుడి వృత్తాంతాన్ని వివరిస్తున్నాయి.

దేవశర్మ అనే పండితుడి కుమారుడైన దేవదత్తుడు, తండ్రి మనస్తత్వానికి పూర్తి విరుద్ధంగా వ్యవహరించసాగాడు. దేవుడిపట్ల విశ్వాసం లేకపోవడం ... ఆయన భక్తులను అవమానపరచడం వంటివి చేస్తూ ఉండేవాడు. దాంతో ఆగ్రహించిన తండ్రి 'ఎలుక' గా మారిపొమ్మంటూ కొడుకుని శపించాడు. ఎలుకగా మారిన దేవదత్తుడు ఒక అడవిలోని ఉసిరి చెట్టుకింద కలుగులో జీవించసాగాడు. అలాంటి పరిస్థితుల్లో విశ్వామిత్ర మహర్షి తన శిష్యులతో కలిసి వనభోజనాలకుగాను ఆ అడవికి వచ్చాడు.

ఎలుక రూపంలో దేవదత్తుడు వున్న చెట్టుకింద నైవేద్యాలు వండించి ... నైవేద్యంగా సమర్పించి ... కార్తీక మాస విశిష్టతను గురించి శిష్యులతో చెప్పాడు. చెట్టుకింద కలుగులో వున్న ఎలుక అదంతా విని, ఎవరూ చూడకుండా కొంచెం ప్రసాదాన్ని తినేసింది. దాంతో వనభోజన ఫలితంగా ఎలుక నిజరూపాన్ని పొంది దేవదత్తుడిగా మారిపోయాడు. విశ్వామిత్ర మహర్షి ఆశీస్సులు తీసుకుని ఇంటికి చేరుకొని తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ భక్తి శ్రద్ధలతో దైవాన్ని సేవిస్తూ తరించాడు.

## వివేకానంద సంస్థ వారు విజయవాడ మున్సిపాలిటీ కార్మిక సిబ్బందికి అల్పాహారం, రాగి జావా పంపిణీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేవి నవరాత్రులు సందర్భంగా, వివేకానంద సంస్థ వారు విజయవాడ అమ్మవారిని దర్శించుకుని, విజయవాడలో గల మున్సిపాలిటీ పారిశుద్ధ సిబ్బందికి అల్పాహారం, రాగిజావను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, మున్సిపాలిటీ కార్మికులు అందిస్తున్న సేవలు ఎనలేవని, వారికి ఈ విధంగా అమ్మవారి సన్నిధిలో నారాయణ సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని , అరుణాచలం పుణ్యక్షేత్రం దగ్గర కూడా అన్నదానం నిర్వహిస్తామని, ఈ అన్నదాన కార్యక్రమానికి సహాయం అందించిన వారు డాక్టర్. జహీర్ అహ్మద్ గారికి, హనుమంతరావు గారికి, శ్రీ వాత్సవ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## కామాక్షి దేవి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నిదానం దొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలు లో భాగంగా శనివారం మూడవరోజు అమ్మవారు శ్రీ ధనలక్ష్మి అవతారంలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు. మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శొంఠ్యాణసతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, ఉత్సవ కన్వీనర్ అములోజు శ్రీను, గోల్తీ అప్పారావ, ఉత్సవ కమిటీ సభ్యులు శాంత్యాణ సంతోష్ కుమార్, గోడిసతీష్ కుమార్, ఆకోజు వాసు, ద్వారపూడి కృష్ణ, ద్వారపూడి వెంకట సంతోష్ కుమార్,భరణిక నూకేశ్వరరావు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసాన్ని పొందండి



**పాడేరు:** ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు ప్రజల విశ్వాసాన్ని పొందాలని, జాతీయ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హితవు పలికారు. ఐటిడిఎ సమావేశ మందిరంలో జిల్లాలోని 18 ఆసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికేట్లను కలెక్టర్ సంబంధిత డాక్టర్లకు అందజేశారు. జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు, ప్రభుత్వ ఆసుపత్రుల విశ్వసనీయతను పెంచడం, మంచి పనితీరు సౌకర్యాలను గుర్తించడం కోసం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ ధృవపత్రాలను జారీ చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్క్యూఏఎస్ ప్రమాణాలు, ప్రజారోగ్య సదుపాయాలకు, గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసలకు అనుగుణంగా రోగులకు, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు నాణ్యమైన సేవలు అందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

జిల్లా పరిధిలో మూడు (అరుకు, చింతపల్లి, కూనవరం), ప్రాంతీయ ఆసుపత్రులకు ఏడు (ఇందుకూరుపేట, తాజంగి, సప్పర్ల, పీడతమామిడి, జి.మాడుగుల, ఎల్లవరం, లాగరాయి), ప్రాథమిక ఆసుపత్రులకు ఆరు (మూసిరిమల్లి, గుట్టులపుట్టు, అడుగులపుట్టు, కొత్త పాడేరు, నెల్లూపూడి, చింతూరు, రెండు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ యొక్క అత్యుత్తమ సేవలను గుర్తించి సంబంధిత వైద్యాధికారులకు మరియు కమ్యూనిటీ హెల్త్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ గారు ప్రశంసా పాత్రలను అందించి అభినందించారు.

ఈ కార్యాక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, డిఆర్ఓ, బి. పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, ఎన్ క్వాస్ వైద్యాధికారులు గుర్తింపు పొందిన ఆసుపత్రుల వైద్యాధికారులు, తదితరులు పాల్గున్నారు.

## ఉత్సాహంగా వీఎంఆర్‌డీఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వీఎంఆర్‌డీఏ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా వీఎంఆర్‌డీఏ బాలల ప్రాంగణంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్.విశ్వనాథన్, ఐఏఎస్., మాట్లాడుతూ ఉద్యోగులు ఉండే పని ప్రదేశంలో ఒత్తిడి లేని ప్రదేశముగా మారాలంటే తరచు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహిస్తే రెట్టించిన ఉత్సాహంతో మరింత ముందుకు వెళ్ళడానికి ఆస్కారం ఉంటుంది అన్నారు. అలాగే పనిచేసే చోట మానసిక ప్రశాంతతకు తగిన ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని తద్వార సంస్థ ప్రగతికి ఉద్యోగస్తులు మరింత తోడ్పాటు అందిస్తారని, సమాజానికి మరింత ఉత్సాహంగా సేవలు అందిస్తు, విధులు నిర్వహించడానికి వీలుంటుంది అన్నారు. ఒత్తిడిని అధిగమించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ సందర్బంగా ఉద్యోగులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు మెట్రోపాలిటన్ కమీషనర్ అందజేశారు. జాయింట్ కమీషనర్ రమేష్ గారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక భూమికను పోసిస్తు టిపిటి నుంచి వుడా నుంచి వీఎంఆర్‌డీఏగా రూపాంతరం చెంది ప్రజానీకం మనస్సుల్లో బలమైన ముద్ర వేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన విజన్ 2047 ద్వార వీఎంఆర్‌డీఏ ప్రధాన పాత్ర పోషిస్తుంది అని ఆశాభావం వ్యక్త పరిచారు.

ఈ కార్యక్రమంలో సంస్థ జాయింట్ కమీషనర్ మరియు ఇన్చార్జి కార్యదర్శి రమేష్, ముఖ్య ప్రణాళికా అధికారి శిల్పా, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, డిఎఫ్ఓ శాంతి స్వరూప్, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. WAT-RSO-TENDER-02-2024

పని పేరు మరియు ప్రదేశం: ఎలక్ట్రికల్ (OP), వాల్తేరు డివిజన్ యొక్క వివిధ రకాల అగ్ని మాపక సాధనములు మెయింటెనెన్స్‌తోపాటు గ్యాస్, డ్రై కెమికల్ పౌడర్ రీ-ఫిల్లింగ్ మరియు పాడయిన విడి భాగములు రీప్లేస్‌మెంట్ ముప్పై నెలల కాలం నిర్వర్తించుట.

టెండరు విలువ: ₹2,07,008.92, బయానా: ₹ 4,200/-. టెండరు ఫారం ఖరీదు: ₹11,800/-. పూర్తి చేయు కాలం: ముప్పై నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 18.10.2024న 1300 గంటలు.

ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఎవైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.

ఇ-టెండరు డాక్యుమెంట్లుతోపాటు పూర్తి సమాచారం మరియు సవరణ లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (OP), వాల్తేరు

PR-588/P/24-25

## గంటా శ్రీనివాసరావుని మర్యాద పూర్వకంగా కలిసిన పోలాకి శ్రీనివాసరావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావుని మరియు గజపతినగరం మాజీ శాసన సభ్యులు కొండపల్లి అప్పలనాయుడు గారిని గంటా గారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన జోన్ 3 డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్ 3 విశాఖ పట్నం పోలాకి శ్రీనివాస రావు.గంటా ని కలిసిన వారిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధురవాడ కిరణ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ సాగర్ నగర్ చక్రవర్తి ఉన్నారు.

## గాయత్రి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగ శనివారం మూడవ రోజు అమ్మవారికి శ్రీ గాయత్రిదేవి గా అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయగిరి చంద్రశేఖర్ అమ్మవారి అలంకరణను తీర్చిదిద్దారు. ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజలు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిత్యం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో. ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,శ్రీ గౌరీ పరమేశ్వరి కమిటీ, శ్రీ గౌరీ పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్, శ్రీ మరిడమాంబ ఉత్సవ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉచిత ఇసుక హామీలను తక్షణమే అమలు చేయాలి




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలంలో జెఎన్ ఫార్మసిటీ వద్ద శనివారం సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత ఇసుక హామీ తక్షణమే అమలు చేయాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. అందరికీ ఇసుక అందుబాటులోకి తెచ్చి, అవినీతిని అరికట్టి, భవన నిర్మాణ కార్మికులకుఉపాధి చూపాలని, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలని గని శెట్టి ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం కాలంలో ఇసుక లభించకపోవడం, రేట్లు పెరిగి విచ్చలవిడి అవినీతి వలన ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఏర్పడిందని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు పట్టకుండా కనీసం భవన నిర్మాణాలు చేస్తున్న ప్రజలకు గాని, ఈ రంగంపై ఆధారపడిన కార్మికులకు గాని ప్రయోజనం లేకుండా చేయడంతో ఆ ప్రభుత్వంపై ఆగ్రహంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం ఓటమి ఎన్నికల్లో ఉచితంగా ఇసుక ఇస్తామని హామీ ఇచ్చింది ఈ హామీ నేడు అమలు చేయకపోవడం విచారకరమన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తికావస్తుందని ఇసుక విషయంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా పోయిందని గని శెట్టి విమర్శించారు. ఇసుక లభించడం లేదని, రవాణా చార్జీలు, ఇతర పేర్లు చెప్పి ఇసుక రేట్లు తగ్గించడం లేదని అన్నారు. కొన్నిచోట్ల అధిక ధరలతో విశాఖ కొనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు ఇసుకపై పెత్తనం చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి ఉండటం లేదని, ఇసుక విడుదల చేయడానికి ఇల్లు నిర్మాణాలకి ఇసుక అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకి అందుబాటులో ఉన్న ధరలతో ఇసుక అమ్మకాలు సాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పోలమరశెట్టి వీరి నాయుడు, దుర్గారావు, మణి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు పరిష్కారంలో తగిన నాణ్యతలు పాటించండి



**పాడేరు:** ప్రజల ఫిర్యాదులు పరిష్కారంలో తగిన నాణ్యతలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ. ఎం.పద్మావతితో కలసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 177 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు ఉదయం సాయంత్రం పి.జి. ఆర్. ఎస్ వెబ్ సైట్ను పరిశీలించి వివిధ శాఖలకు వచ్చిన అర్జీలను పరిశీలించిన క్వాలిటేటివ్ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధివకారి రమేష్ కుమార్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు డి. వి. ఆర్. ఎం. రాజు, కె. వేణు గోపాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహర్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీవాణిధర్ రామన్, తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

**స్వీకరించిన ఫిర్యాదులు**

తాగునీటి సమస్యలు, రహదారుల నిర్మాణాలు, గృహాలు మంజూరు అంత్యోదయ అన్న యోజన రేషన్ కార్డుల మంజూరు, భూ సమస్యలు, ఆర్ . ఓ. ఎఫ్. ఆర్. పట్టాల మంజూరు కోసం అర్జీలు అందాయి.

చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీ పోతురాజు గుమ్మాలు గ్రామస్తులు జి. సత్తిబాబు, జి. మోహన రావు తదితరులు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.

ముంచంగి పుట్టు మండలం సుజనకోట పంచాయతీ కొత్త సుజన కోట గ్రామస్తులు ఆర్. సుందరరావు, జి. గణపతి, ఆర్. రవీంద్ర తదితర 20 మంది ఇళ్ళ మంజూరు చేయాలని దరఖాస్తును అందజేసారు.

డుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ బుడ్డింగి గ్రామస్తులు కె. దాసుబాబు, పి. కామేశ్వరరావు తదితరులు జర్రాయి గ్రామం నుండి బుడ్డింగి గ్రామానికి రోడ్డు నిర్మించాలని కోరారు.

అనంతగిరి మండలం పైనంపాడు పంచాయితీ కాకర పాడు గ్రామస్తులు కిల్లో గురు మూర్తి ఎగువ శోభ గ్రామం నుండి కాకారపాడు వరకు రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందజేసారు.

ముంచంగిపుట్టు మండలం కిలగాడ గ్రామస్తులు ఎం. లక్ష్మి, కూడ చంద్రమ్మ, తదితర తొమ్మిది మంది మహిళలు పి. ఎం. జన్మన్లో ఇళ్లు మంజూరు చేసారని మొదటి విడత బిల్లులు విడుదల చేయాలని అర్జీని అందజేసారు.

డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ అంత్రిగుడ పివిటిజి గిరిజన లు కొర్రా రాజో, గెమ్మిలి సుమి తదితర 17 మంది తెల్ల రేషన్కార్డులను అంత్యోదయ అన్న యోజన కార్డులుగా మార్చాలని కోరారు.

కొయ్యూరు మండలం బూదరాళ్ల రేషన్ డిపో పరిధిలో ఉన్న చౌడుపల్లి, సామలపాలెం, బొడ్డు మామిడి, కిండంగి, కొర్రపాడు, దొడవ గొయ్యి గ్రామస్తులు 20 కిలో మీటర్లు వెళ్లి రేషన్ తీసుకోవడం కష్టంగా ఉందని చౌడుపల్లి గ్రామంలో రేషన్ డిపో ఏర్పాటు చేయాలని ఎం. చిన్నారావు, ఎస్. సంజీవరావు, సర్పంచ్ ఎస్. ముత్యాలమ్మ తదితరులు వినతి పత్రం సమర్పించారు.

## మొన్నటి శనివారం రోజు

అర్థరాత్రి.. ఢిల్లీ సమీపంలో ఉండే నోయిడా. సినిమా దర్శకుడు వినోద్ కాప్రి తన కారులో వెళుతుంటే ఒక యువకుడు బ్యాక్‌ప్యాక్‌తో పరిగెడుతూ వెళు తున్నాడు.అయితే అతడు అర్జెంటు పని మీద పరిగెడుతున్నట్టుగా లేడు. ఒక వ్యాయామంగా పరిగెడుతున్నట్టున్నాడు. వినోద్ కాప్రికి ఆశ్చర్యం వేసింది... ఈ టైమ్‌లో ఈ కుర్రాడు ఎందుకు పరిగెడుతున్నాడు అని. కారులో అతణ్ణి ఫాలో అవుతూ అద్దం దించి మాట్లాడుతూ అదంతా వీడియో రికార్డ్ చేశాడు.

**'ఎందుకు పరిగెడుతున్నావ్?'**

**'వ్యాయామం కోసం'**

**'ఈ టైమ్‌లోనే ఎందుకు?'**

'నేను మెక్‌డోనాల్డ్స్‌లో పని చేస్తాను. వ్యాయామానికి టైం ఉండదు. అందుకని ఇలా రాత్రి డ్యూటీ అయ్యాక పరిగెడుతూ నా రూమ్‌కు చేరుకుంటాను'

**'నీ రూమ్ ఎంతదూరం?'**

**'10 కిలోమీటర్లు ఉంటుంది'**

**'అంత దూరమా? కారెక్కు. దింపుతాను'**

**'వద్దు. నా ప్రాక్టీసు పోతుంది'**

**ఇంతకీ ఎందుకు వ్యాయామం?'**

**'ఆర్మీలో చేరడానికి'**

ఆ సమాధానంతో వినోద్ కాప్రి ఎంతో ఇంప్రెస్ అయ్యాడు. ఇంతకీ ఆ అబ్బాయి పేరు ప్రదీప్ మెహ్రా. వయసు 19. ఊరు ఉత్తరాఖండ్ అల్మోరా. నోయిడాలోని బరోలాలో తన అన్న పంకజ్‌తో కలిసి రూమ్‌లో ఉంటున్నాడు. తల్లి సొంత ఊరిలో జబ్బు పడి ఆస్పత్రిలో ఉంది. తండ్రి ఆమెకు తోడుగా ఉన్నారు. అన్నదమ్ములు నగరానికి వచ్చి కష్టపడుతున్నారు. ప్రదీప్‌కు ఆర్మీలో చేరాలని కోరిక. ఆ లోపు బతకడానికి నోయిడా సెక్టార్ 16లో ఉండే మెక్‌డొనాల్డ్స్‌లో చేరాడు. ఉదయం నుంచి రాత్రి వరకూ డ్యూటీ. మళ్లీ వంట పని. వీటి వల్ల వ్యాయామానికి టైమ్ ఉండదు. అందువల్ల ప్రతిరోజూ డ్యూటీ అయ్యాక (రాత్రి 10.40కి) బ్యాక్‌ప్యాక్ తగిలించుకుని బరోలా వరకు పరుగు మొదలెడతాడు. 'కనీసం కలిసి భోం చేద్దాం రా' అని వినోద్ కాప్రి అడిగితే ప్రదీప్ మెహ్రా చెప్పిన జవాబు 'వద్దు. రూమ్‌లో అన్నయ్య ఎదురు చూస్తుంటాడు. నేను వెళ్లి వండకపోతే పస్తు ఉండాల్సి వస్తుంది. వాడికి నైట్ డ్యూటీ' అన్నాడు.

వినోద్ కాప్రి ఈ వీడియోను ఆదివారం ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తే గంటల వ్యవధి లో 40 లక్షల మంది చూశారు. ప్రదీప్‌ను ప్రశంసలతో దీవెనలతో ముంచెత్తారు. ఆర్మీ నుంచి రైటర్ అయిన ఒక ఉన్నతాధికారి ప్రదీప్ ఆర్మీలో చేరడానికి తాను ట్రైనింగ్ ఇప్పిస్తానన్నాడు. ఒక సినిమా నిర్మాత వెంటనే ప్యూమా నుంచి బూట్లు, బ్యాక్‌ప్యాక్ బ్యాగ్ పంపించాడు. ఆనంద్ మహీంద్ర అయితే 'ఇలాంటి వాళ్లే నా సోమవారం రోజును ఉత్సాహంగా మొదలెట్టిస్తారు' అని ట్వీట్ చేశాడు. 'ఈ కాలపు పిల్లలు ఇతణ్ణి చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉంది' అన్నారు ఎందరో. నిజం. తప్పక నేర్చుకోవాల్సింది ఉంది.

ప్రదీప్ మెహ్రా నుంచి మన పిల్లలు నేర్చుకోవాల్సింది ఏమిటి?

**1. లక్ష్యం కలిగి ఉండటం:** ప్రదీప్ మెహ్రాకు ఒక లక్ష్యం ఉంది. తనకేం కావాలో అతడు నిశ్చయించుకున్నాడు. కాని అందుకు ఎన్నో ఆటంకాలు, బాధ్యతలు అడ్డుగా నిలిచి ఉన్నాయి. వాటిని తృణీకరించకుండా, నిర్లక్ష్యం చేయకుండా ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని అతడు నిశ్చయించుకున్నాడు.

**2. చిత్తశుద్ధి:** లక్ష్యం కలిగి ఉండటమే కాదు. దానిని చేరుకునే చిత్తశుద్ధి కూడా ఉండాలి. ప్రదీప్ తన రొటీన్‌ను ఏ మాత్రం మార్చుకోవడం లేదు. ఉదయాన్నే లేచి వంట, మళ్లీ రాత్రి రూమ్‌కు వెళ్లి వంట, మధ్యలో డ్యూటీ... ఇవన్నీ చేస్తూ పరుగు. రోజూ రాత్రిళ్లు అతడు పరిగెడుతుంటే ఎందరో లిఫ్ట్ ఇస్తామని అడుగుతారు. ఈ ఒక్కరోజు బండెక్కుదాం అని అనుకోకుండా పరుగెడుతున్నాడు. దర్శకుడు వినోద్ కాప్రి అడిగినా అతడు కారు ఎక్కలేదు.

**3. కుటుంబం ముఖ్యం:** ప్రదీప్‌కు కుటుంబం ముఖ్యం అనే బాధ్యత ఉంది. కుటుంబం పట్ల ఎంతో ప్రేమ ఉంది. అన్న పట్ల అనురాగం ఉంది. అన్న పస్తు ఉండకుండా త్వరగా వెళ్లి వంట చేయాలని ఉంది. ఆర్మీలో చేరి కుటుంబాన్ని ఆదుకోవాలని ఉంది. ఈ దృష్టి ముఖ్యం.

**4. ఆకర్షణలకు లొంగకపోవడం:** గత 24 గంటల్లో ప్రదీప్ స్టార్ అయిపోయాడు. ఎన్నో ఫోన్లు వస్తున్నాయి. మీడియా వెంటపడుతోంది. ప్రదీప్ వయసున్న కుర్రాళ్లు తబ్బిబ్బయ్యి ఆ ఊపులో కొట్టుకుని పోవచ్చు. కాని 'నన్ను డిస్టర్బ్ చేయకండి. పని చేసుకోనివ్వండి' అన్నాడు ప్రదీప్.

**5. కష్టేఫలీ:** 'మిడ్‌నైట్ రన్నర్'గా కొత్త హోదా పొందాక 'నువ్వు ఇచ్చే సందేశం' అని అడిగితే 'కష్టపడాలి. కష్టపడితే లోకం తల వొంచుతుంది' అని జవాబు చెప్పాడు.

పిల్లలను పూర్తి కంఫర్ట్ జోన్‌లో పెట్టాలని తల్లిదండ్రులు ఆరాటపడటంలో తప్పు లేదు. కాని సవాళ్లను ఎదుర్కొని, ఎదురుదెబ్బలకు తట్టుకుని, ప్రతికూలతలను అనుకూలంగా మార్చుకుని, విలువలు కోల్పోకుండా కష్టపడి పైకి రావాలని పిల్లలకు చెప్పడానికి ప్రదీప్ మెహ్రాకు మించిన సజీవ ఉదాహరణ లేదు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా బేడా సేవ, శ్రీచక్రాభిషేకాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం భాగంగా శనివారం అమ్మవారు శ్రీ ధనలక్ష్మిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, ఉదయం బేడాసేవ శ్రీ చక్ర అభిషేకాలు నక్షత్ర హారతి గోపూజ నిర్వహించారు,

ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 5 న మీనాక్షి సుందరేశ్వర స్వామి లీలా కళ్యాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కార్తీక మాసంలో అగ్గి మర్రి చెట్టు వీధిలో గౌరీ పరమేశ్వరి అమ్మవారి మహోత్సవాల్లో భాగంగా నవంబర్ 5వ తేదీ శనివారం మీనాక్షి సుందరేశ్వర స్వామి లీల కళ్యాణం 216 మంది దంపతులతో సామూహికంగా నిర్వహించబడునని గౌరీ పరమేశ్వరి అమ్మవారి వ్యవస్థాపక అధ్యక్షులు కొణతాల కారుబాబు తెలియజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమం నిమిత్తం శనివారం కళ్యాణ టికెట్లను సేవా సదన్ కోశాధికారి కొణతాల నాగేశ్వరరావు ప్రారంభించారు. టిక్కెట్టు మొదట కొనుగోలుదారులు పేరట్ల నరసింహ మూర్తి కాండ్రేగుల తేజ బొడ్డేడ దుర్గ లక్ష్మి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యల్లపు చంద్రమోహన్ కాండ్రేగుల సూర్య అప్పారావు ఆళ్ల శ్రీను మహిళా సంఘం అధ్యక్షురాలు కాండ్రేగుల కుమారి కార్యదర్శి కాండ్రేగుల శంకరమ్మ ఆడారి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త టిన్సుకియా - ఎస్ఎంవిటి బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పండుగ సీజన్‌లో ప్రయాణీకులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి, న్యూ టిన్సుకియా- ఎస్ఎంవిటి బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే నిర్ణయించింది.

రైలు నెం. 05952 న్యూ టిన్సుకియా- ఎస్ఎంవిటి బెంగళూరు ప్రత్యేక రైలు గురువారం నాడు 07.11.2024 నుండి 26.12.2024 వరకు 18.45 గంటలకు న్యూ టిన్సుకియా నుండి బయలుదేరుతుంది, ఇది తన ప్రయాణంలో మూడవ రోజు (శనివారం) 12:12 గంటలకు శ్రీకాకుళం రోడ్‌కు చేరుకుంటుంది మరియు బయలుదేరుతుంది. :22బీ విజయనగరం 13:30 గంటలకు మరియు 13:40 గంటలకు బయలుదేరుతుందిబీ కొత్తవలస 14:05గం మరియు బయలుదేరు 14:07గం పెందుర్తి 14:15 గంటలకు మరియు బయలుదేరు 14:17 గంటలకుబీ దువ్వాడ 15:20 గంటలకు మరియు 15:25 గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం 9:00 గంటలకు ఎస్ఎంవిటి బెంగళూరు చేరుకుంటుంది. (08 పర్యటనలు)

తిరుగు దిశలో రైలు నెం. 05951 ఎస్ఎంవిటి బెంగళూరు -న్యూ టిన్సుకియా ప్రత్యేక రైలు ఎస్ఎంవిటి బెంగళూరు నుండి సోమవారాల్లో 00.30 గంటలకు (ఆదివారాలు అర్ధరాత్రి) 11.11.2024 నుండి 30.12.2024 వరకు బయలుదేరుతుంది, ఇది సోమవారాల్లో 21:15 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. 21:20 గంటలకుబీ పెందుర్తి 22:08గం మరియు బయలుదేరు 22:10గంబీ కొత్తవలస 22:20గం మరియు బయలుదేరు 22:22గంబీ విజయనగరం 22:50 గంటలకు మరియు 23:00 గంటలకు బయలుదేరుతుంది శ్రీకాకుళం రోడ్డు 23:50 మరియు బయలుదేరి 23:52 మరియు బుధవారం 13:15 గంటలకు న్యూ టిన్సుకియా చేరుకుంటుంది. (08 పర్యటనలు)

స్టాప్‌లు: ఈస్ట్ కోస్ట్ రైల్వే మీదుగా దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, బ్రహ్మపూర్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్‌లలో ప్రత్యేక రైళ్లు ఆగుతాయి.

కూర్పు: ఈ జతల రైళ్లలో 2వ ఏసీ-1, 3వ ఏసీ-5, స్లీపర్ క్లాస్-14, సెకండ్ క్లాస్ కమ్ లగేజీ కోచ్‌లు-2 ఉంటాయి.

ఈ ప్రత్యేక రైలు సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం ఎంతైనా అవసరం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూప కల్పనకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2025 సంబంధించి ఇంటింటికి ఓటరు జాబితా తనిఖీ 99.89 శాతం పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1290276 ఓటర్లు ఉన్నారని వారిలో 1288801 ఓటర్లను ధృవీకరించడం జరిగిందని తెలిపారు. అక్టోబరు 29వ తేదీన డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రకటిస్తారని, ఓటరు జాబితాకు సంబంధించిన అభ్యంతరాలుంటే తెలియజేయాలని జిల్లా రెవిన్యూ అధికారి తెలిపారు. పోలింగు కేంద్రాల మార్పు చేర్పులకు సంబంధించి జిల్లాలో 1529 పోలింగు కేంద్రాలు ఉన్నాయని, మాడుగుల నియోజకవర్గం నుండి నాలుగు, నర్సీపట్నం నియోజకవర్గం నుండి ఏడు పోలింగు కేంద్రాల లోకేషను మార్పునకు ప్రతిపాదనలు వచ్చాయని, 11 పోలింగు స్టేషన్ల లోకేషన్ల మార్పుకొరకు ఎన్నికల కమిషనుకు ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు తెలిపారు. 2025 సంవత్సరం జనవరి 1వ తేదీన నాటికి 18 ఏళ్ల నిండిన ఓటర్లు అర్హత కలిగిన పౌరులందరూ మరియు అంతకుముందు సందర్భాలలో నమోదు చేసుకోలేకపోయిన వారు తమ దరఖాస్తులను 29.10.2024 నుండి 28.11.2024 వరకు నమోదు, అభ్యంతరాలు మరియు దిద్దుబాట్ల కోసం దాఖలు చేసుకోవచ్చునని తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో నవంబరు 9, 10, 23, 24 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఈ ప్రత్యేక ప్రచార రోజులలో ముసాయిదా ఓటర్ల జాబితాతో పాటు సంబంధిత పోలింగ్ స్టేషన్లు ఓటరు జాబితాలను పరిశీలించి, సవరణలు మొదలైన వాటిని గుర్తించి, దరఖాస్తులను స్వీకరించడానికి, దరఖాస్తుదారులకు మార్గనిర్దేశం చేయడానికి మరియు పోలింగ్ స్టేషన్లో వారి సందేహాలను నివృత్తి చేయడానికి పోలింగ్ స్టేషన్ యొక్క బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు ప్రత్యేక ప్రచార కార్యక్రమం సమయంలో ప్రజలకు అవగాహన కల్పించి, ఓటరు జాబితా పరిశీలించుకొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఒక కుటుంబం ఓట్లు వేరువేరు పోలింగు కేంద్రాలలో ఉంటున్నాయని, దాని వలన ఓటింగు సమయంలో యిబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున ఒక డోరునెంబరులో గల ఓట్లు ఒకే పోలింగు కేంద్రంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 1500 ఓటర్లకు ఒక పోలింగు కేంద్రం ఏర్పాటు చేస్తున్నారని, దానివలన ఓటింగు చాలా సమయం పడుతుందని కొన్ని చోట్ల రాత్రి 12 గంటల తరువాత కూడా ఓటింగు జరుగుతుందని, చాలా సమస్యలు వస్తున్నాయని కావున పోలింగు కేంద్రానికి 1000 నుండి 1200 ఓటర్లు ఉండే విధంగా మార్పులకు ప్రతి పాదనలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి. నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి మళ్ల గణేష్, బిజెపి ప్రతినిధి పి.నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మీసాల సుబ్బన్న, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఎం. జానకిరామరాజు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, సిపిఎం ప్రతినిధి గంటాశ్రీరాం పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీవో షేక్ ఆయేషా

### ఆలయంలో ఘనంగా సూర్య నమస్కారాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శనివారం మూడవ రోజు అమ్మవారికి సూర్య నమస్కారాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనకాపల్లి నూతన ఆర్డీవో షేక్ ఆయేషా నూకంబిక అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,

ఉచిత భోజనం విరాళా దాతలు అమ్మవారి భక్తులు విరాళంతో, గంట రఘు కృష్ణ లక్ష్మి దంపతులు సహకారంతో భక్తులకు ప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సందేశాత్మకంగా సాగిన నాటికలు నాన్న... నేనొచ్చేస్తా, మల్లి సంధ్య





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కర్రీ రమేష్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటకోత్సవాలలో శుక్రవారం రాత్రి ప్రదర్శించిన నాన్న నేను వచ్చేస్తా, మల్లి సంధ్య నాటికలు సందేశాత్మకంగా సాగడమే కాక ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. మొదటి ప్రదర్శనగా ప్రదర్శనమైన అమృత లహరి థియేటర్స్ ఆర్ట్స్ గుంటూరు వారిచే ప్రదర్శించబడిన నాన్న నేను వచ్చేస్తా నాటిక ఆద్యంతం ప్రేక్షకులను కట్టి పడేసింది. నాటకం ప్రారంభమైన నుండి పతాక సన్నివేశం వరకు నటి నటులు తమ నటన ప్రతిభతో ప్రతి సన్నివేశాన్ని వ్యక్తి కట్టించారు. తల్లి కూతుర్లుగా నటించిన ప్రియదర్శిని లహరి మధ్య జరిగే సన్నివేశాలు ప్రేక్షకులను కంటతడి పెట్టించాయి. అమృతవర్షిని లహరి తమ సహజ నటనతో ప్రేక్షకుల మన్ననలు పొందారు. నాటిక కథాంశంలోకి వెళితే పెళ్లంటే సర్దుబాటు సంసారం అంటే దిద్దుబాటు అని తెలియక నేటి సమాజంలో భార్యాభర్తలు తెలుసుకోలేకపోతున్నారు. మెట్టింటి నుండి పుట్టింటికు నాన్న నేను వచ్చేస్తా అంటూ ప్రయాణం చేసిన సుధలాంటి అమ్మాయి కి ఆమె తల్లి నాన్న నేను వచ్చేస్తా కాదు నాన్న మీరు కుటుంబ తో మా ఇంటికి ఎప్పుడు వస్తారు ఆహ్వానం పలికిన రోజున వారి వైవాహిక జీవితం శతవసంతాలు వర్ధిల్లుతాయని చాటి చెప్పే నాటిక ఇది. ఇందులో పాత్రలు పాత్రధారులు రాఘవగా వి సిహెచ్కే ప్రసాద్, సావిత్రిగా అమృత వర్షిని, సుధగా జి లహరి, శ్రీ రామ్ గా ఎంకేడి హుస్సేన్, ఢిల్లీ బాబాయిగా రమేష్ తదితరులు నటించారు. నాటిక రచన శ్రీ తాళాబత్తుల వెంకటేశ్వరరావు, దర్శకత్వం అమృత లహరి వహించారు.

అనంతరం శ్రీ శిరిడి సాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ అనకాపల్లి వారిచే ప్రదర్శించబడిన నాటిక మల్లి సంధ్య. రచన గోవిందరాజుల నాగేశ్వరరావు దర్శకత్వం ముత్యాలరావు పొన్నాడ. కుటుంబ నేపథ్యంలో సాగిన ఈ నాటికలో రాఘవగా ముత్యాలరావు పొన్నాడ సంధ్యగా జ్యోతి రాణి వారి కుమార్తె వాణి పాత్రలో శ్రీజ సాదినేని నటించారు. నాటిక అద్యంతం ఒక కుటుంబాన్ని దగ్గరగా చూసినట్టు నటినటులు తమ నటనతో ప్రేక్షకులను మెప్పించారు. రాఘువ సంధ్య మధ్య ఆపాతం మధురమైన గీతాలతో సాగిన సన్నివేశాలు ప్రేక్షకులను అలరించాయి. నాటిక కథాంశం భార్యాభర్తల ఇద్దరిలో ఎవరు ముందు చనిపోయిన ఉన్నవాళ్లు శేష జీవితాన్ని ఏ ఇబ్బంది లేకుండా జీవితాన్ని ప్రశాంతంగా గడపాలి ఒకరికొకరు తోడు లేకపోయినా మిగిలిన ఒక్కరు ఎలా బ్రతకాలో అనే విషయాన్ని భర్తకు సంధ్య ఎలా తెలిపింది అనేది. ఈ నాటిక. రెండు నాటికలు సందేశాత్మకంగా ప్రదర్శించబడ్డాయి. స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ సేవా సంఘం, మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో నాటకోత్సవాలు ఈ నెల 7వ తేదీ వరకు ప్రదర్శింపబడతాయని ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, నాటికల పర్యవేక్షకులు కేఎం నాయుడు తెలిపారు.

## పల్లా శ్రీనివాసరావుకి తమ సమస్యలు వివరించిన దివ్యాంగులు



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు రాష్ట్ర తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారు....అక్కడికి వచ్చిన వృద్ధులు,దివ్యాంగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారందరికీ భరోసాన్ని కల్పించారు. దివ్యాంగులు తమ సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడికి వివరించగా వాటిని సంబంధిత అధికారులకు పంపించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## జాతీయ స్థాయి యోగా పోటీలలో కాంస్య పతకం సాధించిన మహిళా కానిస్టేబులు నిర్మల

### నిర్మల అభినందించిన ఎస్పీ దీపిక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చత్తీస్ ఘడ్ లోని భిలాయ్ లో ఇటీవల జరిగిన 2024 25 ఆల్ ఇండియా పోలీస్ యోగాసనాలు పోటీల్లో అచ్యుతాపురం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ ముడిల నిర్మల కాంస్య పత కం సధించారు. నిర్మల 2014 బ్యాచ్ మహిళా కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు శాఖలో భర్తీ అయ్యారు. శ్రీకాకుళం వాస్తవ్యురాలు, జిల్లాలో చోడవరం, మునగపాక, ఇప్పుడు అచ్యుతాపురం మహిళా కానిస్టేబులు గా నిర్మల పనిచేస్తున్నారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక కాంస్య పతకం సాధించిన ఎం.నిర్మల జిల్లా ఎస్పీ ఎం.దీపిక ను జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవ గా, ఎస్పీ కానిస్టేబులు ఎం.నిర్మల ను ప్రత్యేకంగా అభినందించి, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి, మరిన్ని జాతీయ స్థాయి పతకాలు సాధించాలని అభిలషించారు.

## దివంగత సంజీవమ్మకు నివాళు లు అర్పించిన టిడిపి నాయకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు తల్లిగారు బొలిశెట్టి సంజీవమ్మ స్వర్గస్తులైన సందర్భంగా దేవునిగుమ్మంలో వారి స్వగృహములో శనివారం సంస్మరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంజీవమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ శ్రీనివాసరావు తండ్రి చిన్నతనంలోనే చనిపోయారని కుటుంబాన్ని సంజీవమ్మ బాధ్యతలు తీసుకొని పిల్లలను చదివించి ప్రయోజకులను చేసి సమాజంలో గుర్తింపు తెచ్చే విధంగా కుటుంబాన్ని ముందుకు తీసుకు వెళ్ళారని ఆమె లేకపోవడం వారి కుటుంబానికి తీరని లోటని వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని సంజీవమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని నాగ జగదీష్ ప్రార్థించారు. అంతకుముందు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , మాజీ ఎమ్మెల్యే,పీలా గోవింద సత్యనారాయణ , తెలుగుదేశం నాయకులుదాడి రత్నాకర్ ,బత్తుల తాతయ్యబాబు బ్రహ్మనాయుడు శ్రీను ను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో కొణతాల వెంకటరావు దాడి రామారావు నాయుడు కర్రి మల్లేశ్వరరావు మల్ల గణేష్ బొడ్డేడ మురళి దాడి వీర వెంకట అప్పారావు పిళ్ళా తారకేష్ యలమంచిలి బంగారు రాజు మల్ల రామకృష్ణ కొణతాల కారు బాబు కొమ్మర్తి నారాయణ దాడి వేణు పొలిమేర నాయుడు బుద్ధ భువనేశ్వరరావు గుడాల సత్యనారాయణ జంపా మల్లికార్జునరావు కాండ్రేగుల గోపికృష్ణ చింతపల్లి కృష్ణ విల్లూరి రాము సీరం దాసు గోవింద సూరిశెట్టి రమణ అప్పారావు శ్రీరామ్మూర్తి మామిడి చిన్నారావ్ సింహాచలం యాదవ్ మామిడి శ్రీను తదితరులు పాల్గొని సంజీవమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

## पीएम–किसान सम्मान निधि की 18वीं किस्त की जारी

**मुंबई (विशाखा समाचार) :** किसानों के खाते में 20 हजार करोड़ रुपये, पीएम–किसान सम्मान निधि की 18वीं किस्त मोदी ने जारी की। प्रधानमंत्री नरेंद्र मोदी ने कई परियोजनाओं का उद्घाटन और शिलान्यास



किया। उन्होंने करीब 9.4 करोड़ किसानों के खाते में 20,000 करोड़ रुपये की पीएम – किसान सम्मान निधि की 18वीं किस्त भी जारी की। इससे पहले पीएम मोदी (प्रधानमंत्री नरेंद्र मोदी) वाशि पहुंचे। यहां उन्होंने जगदंबा माता मंदिर, पोहरा देवी के दर्शन किए। पीएम किसान सम्मान निधि के तहत अब तक किसानों को कुल 3.45 लाख करोड़ रुपये भेजे जा चुके हैं।

पिछली 17वीं किस्त 18 जून को पीएम मोदी ने अपने लोकसभा क्षेत्र वाराणसी से जारी की थी। दरअसल, इस योजना का उद्देश्य किसानों को खेती के लिए आवश्यक उपकरण उपलब्ध कराकर उनकी आर्थिक मदद करना है, ताकि उनकी आय में सुधार हो सके।द पिछली बार 9.25 करोड़ किसानों को यह रकम 18 जून 2024 को मिली थी, यानी इस बार करीब 25 लाख नए किसान भी लाभार्थियों में शामिल हो गए हैं।

## पुणे कोर्ट ने राहुल गांधी को समन भेजा

**पुणे (विशाखा समाचार) :** मोदी के परिवार के नाम पर पहले की गई टिप्पणियों को लेकर राहुल गांधी के खिलाफ मानहानि का मुकदमा दायर किया गया है। सूरत कोर्ट ने राहुल को दोषी पाया और दो साल जेल की सजा सुनाई और इस दौरान राहुल को उस वक्त अपना सांसद पद भी गंवाना पड़ा।



पुणे की एक विशेष अदालत ने कांग्रेस नेता राहुल गांधी को समन जारी किया है। राहुल ने पिछले साल लंदन में एक कार्यक्रम में विनायक दामोदर सावरकर के खिलाफ कड़ी टिप्पणी की थी, सावरकर के पोते सत्यकी सावरकर ने इससे पहले पुणे की अदालत में मानहानि का मुकदमा दायर किया था। पुलिस ने निष्कर्ष निक. ाला कि इसके लिए प्रथम दृष्टया सबूत थे। मामला पिछले महीने न्यायिक मजिस्ट्रेट प्रथम श्रेणी (एफएमएफसी) की विशेष अदालत में स्थानांतरित कर दिया गया था। कोर्ट ने शुक्रवार को मामले की सुनवाई की और राहुल को समन जारी कर 23 अक्टूबर को कोर्ट में पेश होने को कहा।

# तिरुमला में वकुलमाता सेंट्रलाइज्ड किचन

**तिरुमला (विशाखा समाचार) :** मुख्यमंत्री चंद्रबाबू नायडू ने तिरुमला में वकुलमाता सेंट्रलाइज्ड किचन का उद्घाटन किया। मुख्यमंत्री चंद्रबाबू नायडू तिरुमला में कई जगहों पर शिलान्यास और उद्घाटन समारोह में भाग लिया उसी के तहत मुख्यमंत्री ने तिरुमला में वकुलमाता सेंट्रलाइज्ड किचन का शुभारंभ किया। कार्यक्रम तिरुमला तिरुपति देवस्थानम कार्य निर्वहन अधिकारी श्यामल राव के अलावा कई अधिकारी एवं कर्मचारी शामिल हुए।



### तिरुमाला में कोई वीआईपी कल्चर नहीं होना चाहिए – मुख्यमंत्री चंद्रबाबू नायडू

जब सेलिब्रिटीज आएं तो भीड़ नहीं होनी चाहिए। कार्यकर्ताओं को भक्तों के साथ सम्मानपूर्वक व्यवहार करना चाहिए। विदेश से यहां आने वालों का सम्मान होना चाहिए। चंद्रबाबू ने कहा, तैराकी सेवाओं में भी सुधार किया जाना चाहिए।

सीएम ने जैव–विविधता के संरक्षण के लिए किये जा रहे उपायों की जानकारी ली। उन्होंने टीटीडी की सेवाओं पर श्रद्धालुओं से फीडबैक लेने के तरीके के बारे में पूछा। प्रत्येक भक्त को अपने विचार व्यक्त करने का अवसर दिया जाना चाहिए। उनके निर्देशों के आधार पर, टीटीडी को सेवाओं पर काम करने का आदेश दिया गया था। इसकी पाल सभी मंदिरों में की जानी है। सीएम ने जैव–विविधता के संरक्षण के लिए किये जा रहे उपायों की जानकारी ली। उन्होंने थेटाइड की सेवाओं पर श्रद्धालुओं से फीडबैक लेने के तरीके के बारे में पूछा. प्रत्येक भक्त को अपने विचार व्यक्त करने का अवसर दिया जाना चाहिए। उनके निर्देशों के आधार पर, टीटीडी को सेवाओं पर काम करने का आदेश दिया गया था। सभी मंदिरों में इसका पालन करने का आदेश दिया गया। सीएम ने अनम की राय लेने की व्यवस्था लाने का सुझाव दिया। उन्होंने कहा कि प्रसाद बनाने में इस्तेमाल



होने वाली सामग्री की गुणवत्ता अच्छी होनी चाहिए।

तिरुमाला में सीएम चंद्रबाबू ने अधिकारियों को तिरुमाला मंदिर की पवित्रता और आस्था की रक्षा के लिए काम करने का निर्देश दिया। उन्होंने तिरुमाला में पद्मावती गेस्ट हाउस की समीक्षा की और भाषण दिया। पहाड़ी पर गोविंदा के नाम के अलावा कहीं भी शांति भंग नहीं होनी चाहिए। वन क्षेत्र को 72 से बढ़ाकर 80 प्रतिशत से अधिक किया जाये। वन संरक्षण एवं वनों के विस्तार की योजना बनायी जानी चाहिए। प्रसाद की गुणवत्ता सदैव बनाये रखनी चाहिए। तिरुमाला में वीआईपी संस्कृति में सुधार की जरूरत है।

### आंध्र प्रदेश के किसानों के लिए अच्छी खबर

आंध्र प्रदेश में अनाज संग्रहण पर मुख्यमंत्री का अहम फैसला। सरकार ने एपी में अनाज खरीद की प्रक्रिया में चावल मिलों की रैंडमाइजेशन प्रक्रिया को समाप्त कर दिया है। सीएम चंद्रबाबू ने अधिकारियों को किसानों को उनकी पसंदीदा मिलों तक अनाज पहुंचाने की सुविधा प्रदान करने का निर्देश दिया। इसके लिए अधिकारियों को परिवहन वाहन, बोरियां उपलब्ध कराने और श्रम शुल्क का भुगतान करने की सलाह दी गई। वे बायोमेट्रिक्स के आधार पर अनाज एकत्र करना चाहते हैं और जीपीएस के माध्यम से परिवहन वाहनों को ट्रैक करना चाहते हैं।

# समावेशी आर्थिक नीतियों पर जोर देने वाली स्वर्णध्र–2047 विजन योजना

**विशाखापट्टनम (विशाखा समाचार) :** राज्य एवं जिला विजन प्लान पर जिला कलक्टर एम एन हरेनधीरा प्रसाद ने एक व्यापक चर्चा का संचालन किया। विभिन्न विषयों पर सलाह एवं सुझाव देने वाले अधिकारी एवं उद्योगपति 2029 तक विशाखापट्टनम का चेहरा बदलने के लिए नए नवाचारों के साथ आगे बढ़ने का निर्णय लिया गया।



विकासशील भारत के लक्ष्यों के अनुरूप तैयार की जाने वाली स्वर्णांध्र@2047 विजन योजना पर जिला कलेक्टर के तत्वावधान में व्यापक स्तर पर चर्चा की गई। जिले के विभिन्न विभागों के अधिकारियों, स्वयंसेवी संगठनों के प्रतिनिधियों, उद्योगपतियों और किसान संघों के सदस्यों ने विभिन्न विषयों पर व्यावहारिक सलाह और सुझाव दिये। उनकी राय है कि 2047 तक राज्य के विकास के लिए समावेशी आर्थिक नीतियों पर जोर दिया जाना चाहिए, नए नवाचारों का स्वागत किया जाना चाहिए और प्रौद्योगिकी को और विकसित किया जाना चाहिए। उन्होंने कहा कि अगले पांच वर्षों में (2029 तक) विशाखापट्टनम का चेहरा बदलने, शिक्षा और युवाओं के लिए रोजगार के नए अवसर पैदा करने, कृषि क्षेत्र में आधुनिक तरीके अपनाने और बेहतर परिणाम हासिल करने के लिए नवीन परियोजनाएं शुरू की जानी चाहिए। स्वर्णांध्र 2047 विजन प्लान के तहत शनिवार शाम जिला कलक्टर के निर्देशन में कलक्ट्रेट सभाकक्ष में व्यापक स्तर पर चर्चा हुई। सभी सदस्यों ने सलाह दी और सुझाव दिया कि भविष्य की जरूरतों के अनुरूप एक मास्टर प्लान होना चाहिए और आधुनिक प्रक्रियाओं का पालन किया जाना चाहिए।

बैठक में जिला कलक्टर एम एन हरेंधीरा प्रसाद ने सबसे पहले राज्य एवं जिला योजनाओं के संबंध में पावर प्वाइंट प्रेजेंटेशन दिया. उनकी राय थी कि आजादी के 100 साल पूरे होने के संदर्भ में, विकासशील भारत के लक्ष्यों के अनुरूप विजन योजनाएं बनाई जानी चाहिए, जिसमें प्राथमिक, माध्यमिक और तृतीयक क्षेत्रों को समान प्राथमिकता दी जाए और नए नवाचारों के लिए जगह बनाई जाए। उन्होंने याद दिलाया कि आंध्र प्रदेश राज्य प्राकृतिक संसाधनों से समृद्ध है और इसकी तटरेखा लगभग 975 किलोमीटर है। ऐसा कहा जाता है कि यदि भविष्य की गतिविधियों को उनके संतुलन को बिगाड़े बिना डिजाइन किया जाए तो सर्वोत्तम परिणाम प्राप्त किए जा सकते हैं। उन्होंने कहा कि विकास इंजनों की पहचान की जानी चाहिए और प्रोत्साहन प्रदान किया जाना चाहिए। उन्होंने कहा कि हमें आर्थिक, सामाजिक और कल्याणकारी क्षेत्रों को प्राथमिकता देते हुए आगे बढ़ना होगा। यह सुझाव दिया गया है कि नौकरी और व्यवसाय के अवसर बढ़ाने के लिए प्रशिक्षण प्रदान किया जाना चाहिए और मौसम की स्थिति को ध्यान में रखते हुए फसल योजना बनाई जानी चाहिए। उन्होंने कहा कि यदि पीपीपी प्रणाली के तहत परियोजनाएं शुरू की जाती हैं तो भविष्य के लक्ष्यों तक जल्दी पहुंचा जा सकता है।

बैठक में जीवीएमसी आयुक्त पी. संपत कुमार, वीएमआरडीए आयुक्त के.एस. विश्वनाथन, सीपीओ श्रीनिवास राव, क्रेडाई, फिक्की, आर.आई.एन.एल., वी–एसईजेड, बेल और अन्य संगठनों के प्रतिनिधियों, विभिन्न विभागों के जिला स्तरीय अधिकारियों और अन्य लोगों ने भाग लिया। कलेक्टर ने कहा कि गरीबी उन्मूलन, नवीकरणीय ऊर्जा संसाधन, लैंगिक समानता और पर्यावरण संरक्षण के मुद्दों को प्राथमिकता देने से वांछित परिणाम प्राप्त होंगे। एमएसएमई उन्होंने कहा कि हब और प्रौद्योगिकी सेवा केंद्र उपलब्ध कराने की जरूरत है। उनका मत था कि कृषि क्षेत्र में नये तरीके अपनाये जाने चाहिए, अधिक उपज देने वाले बीजों का उपयोग किया जाना चाहिए तथा विपणन सुविधाओं का विस्तार किया जाना चाहिए। यह सुझाव दिया गया है कि संपूर्ण जैविक खाद्य फसलों को बढ़ावा देकर मानव स्वास्थ्य की रक्षा की जा सकती है और जीवन स्तर को बढ़ाया जा सकता है।

**2029 तक बदल जाएगा विशाखापट्टनम**

पंचवर्षीय योजना के एक हिस्से के रूप में, 2029 तक विशाखापत्तनम का चेहरा बदलने के लिए नई खोजें की जानी हैं, जिला कलेक्टर एम.एन. हरेंधिरा प्रसाद ने अपनी प्रस्तुति के हिस्से के रूप में कहा। उन्होंने कहा कि वर्तमान में राज्य की जीएसडीपी में जिले की हिस्सेदारी 9.15 प्रतिशत है, इसे 15 प्रतिशत तक पहुंचाने के लिए सभी मिलकर प्रयास करें. उन्होंने राय दी कि लोगों की न्यूनतम जरूरतों को पूरा करने तथा बुनियादी सुविधाएं उपलब्ध कराकर जन स्वास्थ्य एवं कल्याण की दृष्टि से बेहतर कार्य किये जाने चाहिए। कहा जाता है कि अस्थायी समस्याओं पर काबू पाते हुए दीर्घकालिक लक्ष्य हासिल करने के लिए एकीकृत दृष्टिकोण के साथ योजनाएं बनानी चाहिए। कलेक्टर ने अपना प्रेजेंटेशन देते हुए कहा कि जिले में भूमि उपयोग बढ़ाया जाए, शिक्षा एवं चिकित्सा क्षेत्र में गुणवत्ता सुधारी जाए, युवाओं में कौशल बढ़ाया जाए और नए नवाचार शुरू किए जाएं। इसके बाद जिला कलक्टर ने विभिन्न विशेषज्ञों, अधिकारियों, स्वयंसेवी संस्थाओं के प्रतिनिधियों एवं किसान संघों के सदस्यों से सलाह एवं सुझाव प्राप्त किये तथा उनका पंजीकरण किया।

## विवेकानन्द संस्था ने विजयवाड़ा नगर पालिका के कार्यकर्ताओं को नाश्ता, रागी जावा वितरित किया



**विशाखापट्टनम (विशाखा समाचार) :** देवी नवरात्रि के अवसर पर, विवेकानन्द संस्था ने विजयवाड़ा अम्मा का दौरा किया और विजयवाड़ा में नगर निगम के सफाई कर्मचारियों को नाश्ता और रागीजावा वितरित किया। इस अवसर पर संगठन के अध्यक्ष अप्पाराव ने कहा कि नगर पालिका कर्मियों द्वारा प्रदान की जाने वाली सेवाएँ असंख्य हैं और वे इस तरह अम्मावरी की उपस्थिति में नारायण की सेवा करने में सक्षम होने के लिए भाग्यशाली महसूस करते हैं। उन्होंने जहीर अहमद, हनुमंत राव और श्री वत्सव को धन्यवाद दिया। इस कार्यक्रम में विवेकानन्द संस्था के सदस्यों ने भाग लिया।

## सार्वजनिक समस्या समाधान मंच में पल्ला

**विशाखापट्टनम (विशाखा समाचार) :** राज्य टीडीपी अध्यक्ष पल्ला श्रीनिवास राव को टीडीपी केंद्रीय कार्यालय में आयोजित सार्वजनिक समस्या समाधान मंच में याचिकाकर्ताओं से अनुरोध प्राप्त हुए। उन्होंने वहां आए बुजुर्गों और विकलांग लोगों का स्वागत किया और उनकी समस्याओं के बारे में पूछाऔर उन्होंने उन्हें आश्वासन दिया कि कदम उठाए जाएंगे। उन्होंने समस्याओं के समाधान के लिए भेज कर न्याय दिलाने का वादा किया।



## आंध्र प्रदेश गृह विभाग का मुख्य निर्णय

**विशाखापट्टनम (विशाखा समाचार) :** एपी राज्य गृह विभाग ने एक महत्वपूर्ण निर्णय लिया है। जेल में सजा काट रहा कोई भी व्यक्ति मृत्यु की स्थिति में उनके और उनके परिवार के लिए वित्तीय सुरक्षा उपलब्ध कराने का निर्णय लिया।



साथी कैदियों के साथ झड़प के कारण जेल कर्मचारियों द्वारा उत्पीड़न के कारण मरने वाले किसी भी कैदी के परिवार को 5 लाख रुपये का मुआवजा दिया जाएगा। यदि जेल अधिकारियों और डॉक्टरों की लापरवाही के कारण किसी कैदी की मृत्यु हो जाती है या आत्महत्या कर ली जाती है, तो उन्हें 3.5 लाख रुपये का भुगतान किया जाएगा।

## गन्नावरम हवाई अड्डे पर तेजी से एकीकृत कार्य : एमपी बालाशौरी

**विजयवाड़ा (विशाखा समाचार) :** सांसद बालाशौरी ने कहा कि गन्नावरम हवाई अड्डे से संबंधित नए शुरू किए गए एकीकृत कार्य तेज गति से प्रगति कर रहे हैं। उन्होंने कहा कि अगले जून तक इसे पूरा करने के लिए कदम उठाये जा रहे हैं। विजयवाड़ा अंतरराष्ट्रीय हवाईअड्डा सलाहकार समिति की बैठक शनिवार को हुई। कार्यक्रम में समिति के अध्यक्ष के रूप में सांसद बालाशौरी और उपाध्यक्ष के रूप में सांसद केशिनेनी शिवनाथ ने भाग लिया। इस मौके पर बालाशौरी ने कहा कि उन्होंने अंतरराष्ट्रीय उड़ान सेवाओं को बढ़ाने के लिए परामर्श किया है। केशिनेनी शिवनाथ ने कहा कि जून तक एकीकृत टर्मिनल उपलब्ध कराने के लिए कदम उठाए जा रहे हैं। कार्यों में और अधिक प्रगति लाने के लिए सप्ताहांत समीक्षाएँ की जाएंगी।



## योग चौंपियनशिप में पदक जीतने वाली महिला कांस्टेबल

**अनकापल्ली (विशाखा समाचार) :** मुदिला निर्मला को जिला पुलिस विभाग में 2014 बैच की महिला कांस्टेबल के रूप में तैनात किया गया है। श्रीकाकुलम की मूल निवासी एम निर्मला, जो जिले के चोडावरम, मुनगापाका और अब अच्युतापुरम में महिला कांस्टेबल के रूप में कार्यरत हैं, ने हाल ही में छत्तीसगढ़ के भिलाई में आयोजित अलिंदिया पुलिस योगशाला चौंपियनशिप 2024–25 में भाग लिया और कांस्य पदक जीता। जिला एसपी श्रीमती एम दीपिका के अनुसार कांस्य पदक



जीतने वाली एम निर्मला जिला एसपी श्रीमती एम दीपिका आईपीएस से जिला पुलिस कार्यालय में शिष्टाचार मुलाकात की, जिला एसपी अच्युतापुरम ने कांस्टेबल एम निर्मला को विशेष रूप से बधाई दी और भविष्य में भी इसी भावना को जारी रखने और अधिक राष्ट्रीय जीत हासिल करने की कामना की।

राज्य पुलिस विभाग की ओर से छत्तीसगढ़ के भिलाई में 23 से 27 सितंबर तक आयोजित आलिंडिया पुलिस योगासन चौम्पियनशिप 2024–25 में विभिन्न जिलों के 23 पुलिस कर्मियों और अधिकारियों ने भाग लिया। अच्युतापुरम पुलिस स्टेशन में कार्यरत एम निर्मला ने इस चौंपियनशिप में किए गए योग आसन के लिए कांस्य पदक जीता।

कई पुलिस अधिकारियों और कर्मचारियों ने निर्मला को राष्ट्रीय स्तर पर पदक जीतने पर बधाई दी और शुभकामनाएं दीं। इस कार्यक्रम में महिला कांस्टेबल के पति गुनाराजू ने हिस्सा लिया।

# हरियाणा विधानसभा चुनाव

**हरियाणा (विशाखा समाचार) :** 90 सीटों पर वोटिंग शुरू, 1031 उम्मीदवारों की किस्मत का होगा फैसला। राज्य के पुलिस महानिदेशक (डीजीपी) शत्रुजीत कपूर ने मतदाताओं से अपील की कि वे निडर होकर मतदान करें और लोकतंत्र के इस त्योहार में अपने मताधिकार का प्रयोग करें। उन्होंने कहा कि लोगों को आगे आकर लोकतांत्रिक व्यवस्था को मजबूत करने में योगदान देना चाहिए।

कपूर ने कहा कि चुनाव के लिए पूरे राज्य में कड़ी सुरक्षा व्यवस्था की गयी है। विधानसभा चुनाव को स्वतंत्र, निष्पक्ष और शांतिपूर्ण तरीके से संपन्न कराने के लिए 29,462 पुलिसकर्मी, 21,196 होम गार्ड जवान और 10,403 एसपीओ और अर्धसैनिक बलों की 225 कंपनियां तैनात की गई हैं। इसके अलावा कानून व्यवस्था बनाए रखने के लिए राज्य में 201 अंतरराज्यीय चेक पोस्ट के अलावा 191 अतिरिक्त अंतरराज्यीय चेक पोस्ट स्थापित किए गए हैं।

डीजीपी ने कहा कि हर स्तर पर अधिकारियों और पुलिसकर्मियों को किसी भी स्थिति से निपटने का निर्देश दिया गया है। राज्य निर्वाचन आयोग द्वारा जारी निर्देशों का कड़ाई से पालन किया जाएगा। राज्य भर में 10,495 स्थानों पर कुल 20,629 मतदान केंद्र बनाए गए हैं। इसके अलावा 3,616 मतदान केंद्रों को संवेदनशील और 145 मतदान केंद्रों को अति संवेदनशील श्रेणी में रखा गया है, जहां अतिरिक्त पुलिस बल तैनात किया जाएगा। इसके अलावा 516 उड़नदस्ते, 469 निश्चित निगरानी टीमें और 32 त्वरित प्रतिक्रिया टीमें बनाई गई हैं। कानून–व्यवस्था और आदर्श आचार सं. हिता का अनुपालन सुनिश्चित करने के लिए दिन–रात गश्त के लिए 1,156 गश्ती दल तैनात किए गए हैं।

इस चुनाव में मुख्य मुकाबला सत्तारूढ़ भारतीय जनता पार्टी (भाजपा) और मुख्य विपक्षी दल कांग्रेस के बीच होने की संभावना है। कुछ सीटों पर बहुकोणीय मुकाबला भी देखने को मिल रहा है। चंडीगढ़ (विसकजा समाचार सेवा)रू हरियाणा विधानसभा (90 सीट) की 90 सीटों के लिए शनिवार सुबह सात बजे कड़ी सुरक्षा के बीच मतदान शुरू हो गया। वोटिंग शाम 6 बजे तक चलेगी। राज्य के दो करोड़ से अधिक पंजीकृत मतदाता आज 1031 उम्मीदवारों के भाग्य का फैसला करेंगे। पूरे राज्य में एक ही चरण में वोटिंग हो रही है।हरियाणा के मुख्य निर्वाचन अधिकारी पंकज अग्रवाल ने शुक्रवार को कहा कि 2.04 करोड़ मतदाताओं में से 1.07 करोड़ पुरुष, 95. 78 लाख महिलाएं और 467 उभयलिंगी मतदाता हैं। 18 से 19 साल के 5.25 लाख युवा मतदाता हैं जो पहली बार मतदान कर रहे हैं। 1.49 लाख दिव्यांग मतदाता भी अपने मताधिकार का प्रयोग



करेंगे, जिनमें 93,545 पुरुष, 55,591 महिला और छह उभयलिंगी हैं।

उन्होंने बताया कि 85 वर्ष से अधिक उम्र के 2.31 लाख मतदाता हैं, जिनमें 89,940 पुरुष और 1.41 लाख महिलाएं हैं। इसके अलावा 100 साल से अधिक उम्र के 8821 मतदाता हैं। नियोजित मतदाताओं की कुल संख्या 1. 09 लाख है। अग्रवाल ने कहा कि राज्य विधानसभा चुनाव में कुल 1,031 उम्मीदवारों में 930 पुरुष और 101 महिला उम्मीदवार हैं। इन उम्मीदवारों में 464 निर्दलीय उम्मीदवार भी अपनी किस्मत आजमा रहे हैं।

**विशाखासमाचार हिंदी पृष्ठ में अपनी विज्ञापन, न्यायालय नोटिस, नाम सुधार, निविधा अनुसूचना, अनूदित कार्य, अन्य के लिए संपर्क करें - कें.वी.शर्मा- 7075408286, राघवेंद्र मिश्रा - 8464006295.**

# జీవీఎంసీ వాహనాల రిపేర్ యార్డు కమిషనర్ ఆకస్మిక తనిఖీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 2 పరిధిలో గల ముడసర్లోవ వద్ద ఉన్న జీవీఎంసీ వాహనాల రిపేర్ కేంద్రాన్ని ఎలక్ట్రిక్ వాహనాల షాపింగ్ కం సర్వీస్ స్టేషన్ జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ తనిఖీలో కమిషనర్ ముందుగా వాహనాల రిపేర్ యార్డులో అధికంగా మరమ్మతు కొరకు వున్న వాహనాలు, స్క్రాప్ వాహనాలు, ప్రమాదానికి గురైన వాహనాలు అలాగే పెద్ద స్వీపింగ్ మిషన్లు ఎందుకు ఉన్నాయని ఆరా తీస్తూ, ఎక్కువ వాహనాలను రిపేర్ లో పెట్టుకొని ఉపయోగంలో లేకుండా నిర్లక్ష్య వైఖరితో ఉన్నందుకు పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనాల రిపేర్లకు సంబంధించిన వివరాలను పొందుపరచాలని, ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరిస్తూ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లకు తరలిస్తున్న వాహనాలు, అలాగే గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల నుండి డంపింగ్ యార్డులకు తరలిస్తున్న వాహనాల వివరాలను వెంటనే పొందుపరచాలని అన్నారు. జీవీఎంసీ వాహనాలకు సంబంధించి ఇంధనం వినియోగం, ఆపరేషన్స్ అండ్ మేనేజ్మెంట్, ఏన్యువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ ఖర్చును తగ్గిస్తూ ప్రధాన వైద్యాధికారి, మెకానికల్ విభాగం పర్యవేక్షక ఇంజనీరు సంయుక్తంగా జోనల్ స్థాయిలో నిత్యం ప్రక్షాళన చేస్తూ జీవీఎంసీ కి ఆర్థిక నష్టం కలుగకుండా ప్రణాళికాయుతంగా ఖర్చును నియంత్రించాలని, శతశాతం గార్బేజ్ ట్రాన్స్ఫర్ ప్రక్రియ నిరంతరం జరగాలని కమిషనర్ ఆదేశించారు.

అనంతరం ఈ విషయమై జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల సిటీ ఆపరేషన్ సెంటర్ కార్యాలయంలో ప్రజారోగ్య విభాగం పిఎంయు టీమ్, గార్బేజ్ ట్రాన్స్పోర్టేషన్ ఇన్చార్జ్, మెకానికల్ విభాగం వారితో సమీక్ష నిర్వహించి జీవీఎంసీ గార్బేజ్ తరలింపు వాహనాల రాకపోకలకు సంబంధించి సంబందిత యాప్ లను, రియల్ టైమ్ మోనిటరింగ్ విషయాలను పరిశీలించారు. గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల వద్ద వేయింగ్ బ్రిడ్జిలను ఆన్లైన్ తో అనుసంధానం చేయాలని, ఇంధనం పొదుపు చేస్తూ,వాహనాల రిపేర్లలో ఖర్చును నియంత్రిస్తూ, వాటి రాకపోకలు, వ్యర్థాలు తరలింపు ప్రక్రియలో వాహనాలను సమర్థవంతంగా నిర్వహించేటట్టు విధులను నిర్వహించాలని కమిషనర్ వారికి ఆదేశించారు.

# విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి లో ప్రముఖ కళాశాల దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ (అటానమస్) శనివారం బి.టెక్. రెండవ సంవత్సరం విద్యార్థుల తల్లి తండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రతీ విద్యార్థి యొక్క తల్లి తండ్రులు, తమ పిల్లల యెడల భాద్యత వహించాలని, వారి భవిష్యత్తు కొరకు ఉన్నతం గా అలోచించి వారి అవసరాలకు తగ్గట్టుగా శ్రద్ధ చూపాలని, ఎప్పటికప్పుడు పిల్లలను పర్యవేక్షిస్తూ ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ అధునిక ప్రపంచం లో ఉద్యోగాలలో పోటీతత్వం ఎంతో పెరిగిందని దానికి తగ్గట్టు గా విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించాలని చెప్పారు. భవిష్యత్తులో సంవత్సరానికి 30 నుండి 65 లక్షల ప్యాకేజీలు ఇచ్చే కంపెనీలను డైట్ కళాశాల తీసుకువస్తుందని, దానికి విద్యార్థులు ఎంతో కష్టపడాలని, మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు ఇతర సంబంధిత నైపుణ్యాలను కనబర్చాలని సూచించారు.

బి.టెక్. రెండవ సంవత్సరం చదువుతున్న ప్రతి విద్యార్థి స్కిల్స్ పెంపొందించుకోవాలని , ఉన్నతమైన విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల నుంచి, అకాడమిక్ టాపర్లకు 25 గ్రాముల విలువైన వెండి పతకాలను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఆర్. వైకుంఠ రావు మాట్లాడుతూ కళాశాల సాధించిన పలు విజయాలను పంచుకుంటూ ముస్ముందు తమ విద్యార్థులు సాధించబోయే విజయాలకు పూల బాట వేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా వివిధ విభాగాధి పతులు మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొని, విద్యార్థుల అకాడమిక్ ప్రొగ్రెస్ రిపోర్టులను తల్లి తండ్రులకు అందజేశారు.

# సిపిఎం విశాఖ జిల్లా 24వ మహాసభలను జయప్రదం చేయండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 2024 డిసెంబరు 28,29 తేదీల్లో పెందుర్తిలో జరిగే సిపిఎం పార్టీ విశాఖ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని, మహాసభలు, ప్రజా పోరాటాలు నిర్వహణకు ఆర్థికంగానూ, హార్దికంగానూ ప్రజలు సహకరించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు విజ్ఞప్తి చేసారు. నేడు సిఐటియు జిల్లా కార్యాలయమంలో పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్. బి.జగన్, పార్టీ పెందుర్తి, గోపాలపట్నం జోన్ కార్యదర్శులు బి.రమణి, బి.వెంకటరావులతో కలసి ప్రెస్‌మీట్ నిర్వహించి మహాసభల పోస్టర్‌ను విడుదల చేసారు.

ఈ సందర్భంగా ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ బిజెపి పట్టణసంస్కరనలను తూచ తప్పకుండా అమలు చేసి గత వైసిపి ప్రభుత్వం పట్టణ ప్రజలపై చెత్తపన్ను విలువ ఆధారిత ఆస్తిపన్నుల భారం మోపిందన్నారు. చెత్తపన్ను చట్ట విరుద్ధం. దీనిని రద్దు చేయాలి. విలువ ఆధారిత పన్ను రద్దు చేయాలని సిపిఎం అనేక ప్రజా ఆందోళనలు చేపట్టింది. సిపిఎం కార్పొరేటర్ జివియంసిలో ప్రభుత్వాన్ని నిలదీసారు. చెత్త పన్ను చెల్లించవద్దని ప్రజలకు పిలుపు నిచ్చింది. సిపిఎం పిలుపుకు వేలాది మంది ప్రజలు స్పందించి చెత్తపన్ను కట్టలేదు. ఫలితంగా నూతనంగా అధికారం చేపట్టిన టిడిపి కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల హామీ ప్రకారం చెత్తపన్నును రద్దు చేసిందన్నారు. పోరాడి విజయం సాధించిన ప్రజలకు, రద్దు చేసిన ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. చెత్తపన్ను వలె విలువ ఆధారిత ఆస్థి పన్ను కూడా రద్దు చేసి తమ ఎన్నికల హామీని నిలబెట్టాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు.

విశాఖపట్నం అభివృద్ధి కోసం, స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ రక్షణ కోసం సిపిఎం అనేక ఉద్యమాలు చేస్తోంది. ముడసర్లోవ పార్క్, పూర్ణామార్కెట్, ఎంవిపిలో 25కోట్లతో నిర్మించిన ఇండోర్ స్పోర్ట్స్ ఎరినా ప్రైవేటీకరణ, జివిఎంసి అక్రమాలు, అవినీతి చర్యలపై పోరాడుతోంది. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు, విద్యుత్తు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, ధరలపై ఆందోళనలు చేస్తోంది. ఇళ్ల పట్టాలు, ఇళ్ళ స్థలాలు, స్కీం ఇల్లు, కొండవాలు ప్రాంతాలు, స్లమ్స్, మధ్యతరగతి కాలనీల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పాటుపడుతోంది. పంచగ్రామాలు, గాజువాక ఇనాం భూములు, బలవంతపు ల్యాండ్‌పూలింగ్, 22ఎ, దసపల్లా భూములు వంటి జిల్లాలోని భూసమస్యలపై ఆందోళన చేస్తున్నది. రుషికొండ, కుసులవాడ కొండలు, ఎర్రమట్టి దిబ్బలు ధ్వంసాన్ని ఎదురించి పర్యావరణం, ప్రజల రక్షణ కోసం పాటుపడుతోంది. కార్మికులు, రైతులు, కర్షకులు, దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలు, ఇతర బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతోంది. కార్మిక చట్టాల రక్షణ, పెన్షనర్ల హక్కుల రక్షణకై పోరాడుతోంది.

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలు ప్రకారం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ రైల్వేజోన్, పోలవరం జాతీయ ప్యాజెక్టుకు నిధులు, మెట్రోరైలు పెట్రో, మ్యారీటైం, ఐఐఎం కేంద్ర సంస్థలు సాధనకు స్వతంత్రంగానూ, ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తున్నది. వరదలు, కరోనా విపత్తులు, సేవా కార్యక్రమాలలో ప్రజలకు అండగా వుంటోంది. ఈ ప్రజా పోరాటాల్లో సిపిఎం పార్టీ శ్రేణులు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వాల నిర్బంధాలకు, పోలీసు కేసులు, కోర్టులు, జ్కెల్‌లకు వెరవకుండా ప్రజల కోసం నిలుస్తున్నారు. ప్రజా ఉద్యమాలకు లక్షలాది రూపాయల నిధులు అవసరమవుతోంది. సిపిఎం పార్టీ నిబద్దతతో చేస్తున్న ఈ కృషితో ప్రజల ఆదరాభిమానాలను చూరగుంటోంది. ప్రజలపై సిపిఎంకున్న విశ్వాసంతో మరిన్ని ప్రజా పోరాటాలకు, పార్టీ 24వ మహాసభల నిర్వహణకు సన్నద్ధమౌతోంది. కనుక రాబోవు కాలంలో ప్రజాసమస్యలు పరిష్కారానికై జరిగే పోరాటాలు, మహాసభలు విజయవంతానికి ప్రజలంతా విరివిగా విరాళాలు ఇవ్వాలని, అర్థిక, హార్థిక సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# వాసుపల్లి చేతుల మీదుగా గౌరీ పరమేశ్వరల రాటమహోత్సవం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గౌరీ సేవా సంఘం, శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల లీలా మహోత్సవ పందిరి రాట మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా జరిగింది. అల్లిపురం వెంకటేశ్వర స్వామి మెట్ట వద్ద ప్రతి ఆట అంగరంగ వైభవంగా జరుగుతున్న లీలా మహోత్సవం నేటికి 76 వసంతాలు పూర్తి చేసుకుందని వాసుపల్లి తెలిపారు. స్థానిక కమిటీ, స్థానికుల సమక్షంలో ఆధ్యాత్మికంగా జరిగే ఈ మహోత్సవానికి తన ద్వారా శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. అక్టోబర్ 26వ తేదీన గురువారం అమ్మవారిని నిలపడం జరుగుతుందనీ, అలాగే నవంబర్ 23వ తేదీన అనుపు కార్యక్రమం వైభవంగా జరుగుతాదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాలమర శెట్టి వెంకట శ్యాం కుమార్, ప్రధాన కార్యదర్శి సన్యాసిరాజు, కోశాధికారి సూరిశెట్టి నర్సింగరావు, స్థానిక వైసీపీ నేత ముత్తాబత్తుల రమేష్, తదితరులు వాసుపల్లికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, 33వార్డు వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సమత కళాశాలలో దసరా సంబరాలు





విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమత కళాశాలలో శరన్నవరాత్రులు సందర్భంగా నిర్వహించిన దసరా ఉత్సవాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాలలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అన్నపూర్ణాదేవి అవతారం రోజున దసరా ఉత్సవాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని, విద్యార్థులకు భోగభాగ్యాలు మరియు అన్నపూర్ణాదేవి కటాక్షం ఎల్లవేళలా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలియజేశారు. సమత కళాశాల డైరెక్టర్ అండ్ ఇంచార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ భక్తి భావాలను, సాంప్రదాయాలను తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ దసరా ఉత్సవాలు జరుపుతున్నామని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు కోలాటం, బతుకమ్మ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాండియా ప్రత్యేక ఆకర్షణ. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆ విషయంలో ఏపీకి ఆదర్శంగా ఈశాన్య రాష్ట్రం.. ఏపీ ఉన్నతస్థాయి బృందం పర్యటన



ఈశాన్య రాష్ట్రాల్లో అభివృద్ధి లేదన్నది కొన్నేళ్ల క్రితం మాట.. ఇప్పుడు ఆ పరిస్థితిలో పూర్తి మార్పు వచ్చింది. కొన్ని అంశాలు దేశంలోని ఇతర ప్రాంతాలకే ఆదర్శంతంగా నిలుస్తున్నాయి ఈశాన్య రాష్ట్రాలు. తాజాగా అసోంలో రహదారుల ఆస్తుల నిర్వహణ విధానం అమలు పరిశీలనకై ఏపీకి చెందిన ఉన్నత స్థాయి బృందం అక్కడ పర్యటించింది. ఈ ఉన్నత స్థాయి బృందానికి ఏపీ రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీ.సీ జనార్ధన్ రెడ్డి సారథ్యంవహించారు. రెండు రోజుల పర్యటనలో ఏపీ ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం అక్కడ అమలవుతున్న రోడ్ల నిర్వహణ విధానాలను చూసి ఆశ్చర్యపోయింది.

సాధారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో అభివృద్ధి లేదని వింటూ వుంటాం. కానీ ఇటీవల కాలంలో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశాక ఈశాన్య ప్రాంతంలోని అభివృద్ధి పరుగులు పెడుతోంది. పలు పథకాలు, ప్రాజెక్టుల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణకు సంబంధించిన విషయాలకు ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ బాధ్యత వహిస్తుంది. ఈ ప్రాంతం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధి వేగాన్ని వేగవంతం చేయడం దీని దృష్టి దేశంలోని మిగిలిన ప్రాంతాలతో సమానమైన వృద్ధిని పొందడం లక్ష్యంగా చాలా వేగంగా అడుగులు పడుతున్నట్టు గుర్తించింది మన రాష్ట్ర బృందం.

అస్సాం ప్రభుత్వం తరపున అస్సాం పబ్లిక్ వర్క్స్ డిపార్ట్ మెంట్ స్పెషల్ కమీషనర్ , సెక్రటరీ చంద్రశర్మ, అస్సాం పీడబ్ల్యూడీ సెక్రటరీ పబన్ తెరంగ్ ఇతర పీడబ్ల్యూడీ ఉన్నతాధికారులు ఆంధ్ర ప్రదేశ్ బృందానికి అక్కడ జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా అస్సాం రాజధాని గౌహతిలో బ్రహ్మపుత్ర గెస్ట్ హౌస్ లో అస్సాం పబ్లిక్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆ రాష్ట్రంలో రహదారుల ఆస్తుల నిర్వహణ విధానం అమలుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్ర బృందానికి వివరించారు. ఈ విధానంలో వారి అనుభవాలను, తలెత్తే సమస్యలను ఎదుర్కొనే తీరును ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించడం జరిగింది.

**అస్సాం రాష్ట్ర రహదార్ల వ్యవస్థ 66,203 కిలోమీటర్లు**

గత రెండు దశాబ్దాలుగా అస్సాం ఆర్ & బీ శాఖ తీసుకుంటున్న చర్యల ద్వారా వచ్చిన గణనీయమైన మార్పులను ఆ రాష్ట్ర అధికారులు వివరించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, ప్రధాన జిల్లా రహదారులు మరియు గ్రామీణ రహదారులు అన్ని కలిపి.. మొత్తంగా అస్సాం రాష్ట్ర రహదార్ల వ్యవస్థ సుమారుగా 66,203 కి.మీ మేర ఉన్నది. అస్సాం ప్రభుత్వం రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ముఖ్యంగా ఆ రాష్ట్ర బడ్జెట్ లో దాదాపుగా రూ. 10 వేల కోట్లు ఆర్ & బీ శాఖకు కేటాయింపులు చేయడం కీలక పరిణామం.. ఇది ఆ రాష్ట్ర బడ్జెట్ లో దాదాపుగా 7 శాతం వరకు ఉంది. ఈ విధంగా అస్సాం ప్రభుత్వం ఆ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతను కల్పిస్తూ ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.

**భారత మాల తరహాలోనే అస్సాం మాల**

దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న భారత మాల పథకం తరహాలోనే అస్సాంలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా త్వరితగతిన అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఆ రాష్ట్ర ఆర్ %డ% బీ శాఖ "అస్సాం మాల" అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టింది. అస్సాంలో దీర్ఘకాలిక పనితీరు ఆధారంగా మెయింటెనెన్స్ కాంట్రాక్టులు 5 ఏళ్ల వ్యవధికి చేపట్టడం జరిగింది. మల్టిమోడల్ లాజిస్టిక్ పార్కు ప్రాజెక్టును సైతం అస్సాం ప్రభుత్వం చేపట్టడం జరిగింది.. అలాగే రోడ్ల నిర్మాణంలో భూసేకరణ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నేరుగా భూముల కొనుగోలు విధానంను అస్సాం ప్రభుత్వం అమలు చేస్తోంది. ముఖ్యంగా అస్సాం ప్రభుత్వం రోడ్ల ఆస్తుల నిర్వహణ విధానంను అత్యాధునిక పద్ధతిలో అమలు చేయడం జరుగుతోంది.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.